నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

మహా నగర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

- నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర ప్రజలందరికీ నగర మేయర్ గుండు సుధారాణి భోగి, సంక్రాంతి, కనుమ పండగ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ నగ రవాసులలో ఆనందవ ంయ స్ఫూర్తిని పెంపొందిం చడమే కాకుండా శ్రేయస్సు చేకూరాలని, కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలతో సంక్రాంతి వేడుకలు నిర్వ హించుకోవాలని , ఆరోగ్య ఐశ్వర్యాలు ప్రసాదిం చాలని ఈ పండగ సందర్భంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.నగర ప్రజలకు మరో సారి మేయర్ గుండు సుధారాణి భోగి, సంక్రాంతి, కనుమ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని కాట్రపల్లి సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య తండ్రి సోమయ్య, తిర్మలాయ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు దొంతర బోయిన యాదగిరి తండ్రి యాకయ్య ఇటీవల అనారోగ్య సమస్యతో మృతిచెందగా శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తదుపరి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బండి ఎల్లగౌడ్ ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకొని అండగా ఉంటా అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా వెన్నంటే ఉంటానని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మునవాత్ నరసింహ నాయక్, సర్పంచ్ అనంత ప్రసాద్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వరంగల్ నగర మేయర్‌కు చక్రబంధం



- మారుతున్న సమీకరణలు
- కాంగ్రెస్ వైపు కార్పొరేటర్ల మొగ్గు
- హస్తం వైపు మేయర్ సుధారాణి చూపు ?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని కైవసం చేసుకోవడానికి కాంగ్రెస్‌పార్టీప్రయత్నించకపోయినా, బిఆర్ఎస్‌లోని మెజార్టీ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరి మేయర్‌పై అవిశ్వాస తీర్మానంపెట్టాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. 'గ్రేటర్' ఎన్నికల్లో బిఆర్ఎస్ 48 మంది కార్పొరేటర్లను గెలుచుకొని మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కైవసం చేసుకున్న విషయం విదితమే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి 4, బిజెపికి10 మంది కార్పొరేటర్లుండగా, మరో 4గురు ఇండిపెండెంట్లు విజయం సాధించారు. తరుచూ మారుతున్న రాజకీయ సమీకరణలతో ఇండిపెండెంట్లతోపాటు పలువురు బిజెపి, బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడం ప్రారంభమైంది. దీంతో ఇప్పటికే కాంగ్రెస్ బలం 4గురు సభ్యుల నుండి 10 మందికి పెరిగింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే మేయర్ పదవిపై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం లేకపోలేదని రాజకీయ పండితులు భావిస్తున్నారు. దీంతో మేయర్ గుండు సుధారాణి సైతం తన పదవిని కాపాడుకోవడానికి కాంగ్రెస్‌లో చేరక తప్పని పరిస్థితి ఎదురవుతుందని అంచనా వేస్తున్నారు. రాజకీయ పార్టీల్లో సర్వత్రా 'గ్రేటర్' చర్చ ఆసక్తికరంగా మారింది.

గ్రేటర్ వరంగల్‌మున్సిపల్‌కార్పొరేషన్ ఎన్నికలు 2021 మే మాసంలో జరగ్గా బిఆర్ఎస్ 48 డివిజన్‌లలో విజయకేతనం ఎగురవేసి మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను దక్కించుకుంది. ఈ ఎన్నికల్లో బిజెపి బలం ఒక్క స్థానం నుండి 10 స్థానాలకు పెరగ్గా, కాంగ్రెస్ బలం 4 స్థానాలకు తగ్గింది. ఈ క్రమంలో బిఆర్ఎస్ మేయర్‌గా గుండు సుధారాణిని, డిప్యూటీ మేయర్‌గా రిజ్వానాషమీమ్‌ను ఎన్నిక చేసింది. నాటి నుండి నేటి వరకు పాలకవర్గంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగుతుంది. ఇదిలావుంటే తాజా శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించి రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడం, బిఆర్ఎస్ ఓడిపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాల్టీలలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లపై బిఆర్ఎస్ కౌన్సిలర్లే అవిశ్వాస తీర్మానం పెడుతున్న విషయం విదితమే. ఇదే క్రమంలో వర్ధన్నపేట మున్సిపాల్టీలో ఇప్పటికే బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఛైర్‌పర్సన్ అంగోతు అరుణపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి నోటీసుఇచ్చిన సంగతి తెలిసిందే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలకమైన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోను బిఆర్ఎస్ కార్పొరేటర్లు వరుసగా కాంగ్రెస్‌లో చేరుతుండడంతో ఇదే పరిస్థితి ఉత్పన్నమవుతుందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుంది.

'గ్రేటర్'లో మారుతున్న సమీకరణలు

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నాడు ఎన్నికల్లో 4గురు మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థులు కార్పొరేటర్లు గా విజయం సాధించారు. 5వ డివిజన్ నుండి పోతుల శ్రీమన్నారాయణ, 10వ డివిజన్ నుండి తోట వెంకటేశ్వర్లు, కాజీపేట ప్రాంతంలో 62వ డివిజన్ నుండి జక్కుల రవీందర్, 63వ డివిజన్ నుండి విజయశ్రీరజాలీ విజయం సాధించారు. ఇండిపెండెంట్లు నలుగురు గెలిచినా, వారం తా బిఆర్ఎస్‌కు అనుబంధంగానే వ్యవహరించారు.

కాంగ్రెస్‌లో చేరుతున్న కార్పొరేటర్లు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు వరుసగా కాంగ్రెస్‌లో చేరడం ప్రారంభమైంది. తాజాగా సీఎంరేవంత్‌రెడ్డి సమక్షంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, 9వ డివిజన్ కార్పొరేటర్ చీకటి శారద, 47వ డివిజన్‌కు చెందిన ఎనుగుల మానస రాంప్రసాద్, 48వ డివిజన్‌కు చెందిన శర్తాజ్‌భేగం, 50వ డివిజన్‌కు చెందిన నెక్కొండ కవితతోపాటు ఇండిపెండెంట్లుగా విజయం సాధించి బిఆర్ఎస్ అనుబంధ సభ్యులుగా కొనసాగిన 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇదిలావుంటే శాసనసభ ఎన్నికల కంటే ముందే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 20వ డివిజన్ కు చెందిన గుండేటి నరేంద్రకుమార్ కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. దీంతో కాంగ్రెస్‌బలం 4 స్థానాల నుండి 11స్థానాలకు పెరిగింది.

హస్తం వైపు 'తూర్పు'లో చూపు..

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సైతం పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు న్నట్లు తెలుస్తుంది. ఈ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొండా సురేఖ బిజీగా వుండడంతో త్వర లోనే కార్పొరేటర్ల చేరికలు వుంటాయని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. శాసనసభ ఎన్నికల్లోనే సుమారు 13 మంది బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ గెలుపుకు సహకరిం చినట్లు ప్రచారం జరిగిన విషయం విధితమే. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కార్పొ రేటర్లు కాంగ్రెస్‌లో చేరడానికి సన్నద్ధమయ్యారు. ఇదేజరిగితే ఇక మేయర్ పదవిపై అవిశ్వాసానికి రంగం సిద్ధమైనట్టే.

కాంగ్రెస్ వైపు మేయర్ అడుగులు..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం మున్సిపాలిటీలో పాలకవర్గం అధికారం సుమారు నాలుగేళ్లు పూర్తి కావడం, ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లే అధికంగా అవిశ్వాస తీర్మానం పెట్టడానికి ఉవ్విళ్లూరుతున్నారు. ఇప్పటి వరకు ఎమ్మెల్యేలు గీసిన గీత దాటని కౌన్సిలర్లు బిఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోవడంతో మాజీ ఎమ్మెల్యేల మాటలను బేఖాతర్ చేస్తున్నారు. ఇందుకు వర్ధన్నపేట మున్సిపాల్టీలో జరిగిన వ్యవహారమే నిదర్శనం.

ఈ క్రమంలో తనదాక రాకముందే తన పదవిని పదిలపరుచుకునే దిశగా మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇదే జరిగితే బల్దియాపై బిఆర్ఎస్ తన పట్టును కోల్పోయినట్టే భావించాల్సి వస్తుంది. ఏదేమైనా బల్దియా రాజకీయాలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

దీప్తి మృతిపై విచారణ చేపట్టాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎస్ఆర్ యూనివర్సిటీ లో చదువుతున్న విద్యార్థిని దీ ప్తి మరణానికి కారకులైన వా రిపై కఠినమైన చర్యలు తీసు కోవాలని సిబిసిఐడి విచారణ చేపట్టాలని ఏఐఎఫ్‌డీఎస్ వ రంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయ న హాజరై మాట్లాడారు. ఎస్ఆర్ ప్రైవేటుయూనివర్సిటీలో బీఎస్సీ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి దీపి మృతి చాలా బాధాకరమని ఎస్ఆర్ యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకుని గుర్తింపును రద్దు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.

విద్యార్థిని మరణం గల కారణాలను పోలీసులు విచారణ జరపాలని దీనికి కారకులైన వారిని ఎంతటివారైనా సరే రాష్ట్ర ప్రభుత్వం వదిలి పెట్టవద్దని సిబిసిఐడి విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేడు రంగవల్లి పోటీలు నిర్వహించనున్నట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి మిక్సీ, రెండవ బహుమతి డిన్నర్ సెట్‌లు అందించడం జరుగుతుందని పోటీలకు హాజరయ్యే వారు రంగులు తీసుకుని రావాలని, కేవలం చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలని నిర్వాహకులు తెలిపారు. ఈ రంగవల్లి వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

భవన నిర్మాణ కార్మిక క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బండి ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీరోద్దీన్ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీనివాస్ చేతుల మీదుగా కార్మిక సంఘం నాయకులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎదురబోయిన వీరేంద్ర నాథ్, సిఐటియు అధ్యక్షులు అల్లాడి వెంకటనారాయణ, పోలీసు సిబ్బంది జెమేదర్ ఇస్తారి, యాకయ్య, జపయ్య, స్వామి, జ్ఞానేశ్వర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థినే గెలిపించాలి



నవతెలంగాణ-సంగెం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి అన్నారు. మాధవరెడ్డి ఆధ్వర్యంలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్నికల ఓటరు నమోదు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల నియోజకవర్గ గ్రాడ్యుయేట్స్ ఎలక్షన్ కోఆర్డినేటర్ మార్క విజయ్ కుమార్ పాల్గొన్నారు.సంగెం మండల కోఆర్డినేటర్ గా ఆకుల రుద్ర ప్రసాద్‌ను నియమించారు.ఈ కార్యక్రమానికి మండల ముఖ్యనాయకులు అన్ని గ్రామల పార్టీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



నవతెలంగాణ-రాయపర్తి

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఎస్సై దేశిని విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని కేశవపురంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిం చగా ఎస్సై ముఖ్యఅతిథిగా విచ్చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిదుముల ఎల్లమ్మ యాకయ్య, బిఎస్‌పీ పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి చిలుముల్ల క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుజె సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొలుగిరి పున్నమయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు చిలుముల్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

పైప్‌లైన్ మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ-ఖానాపురం

రామప్ప చెరువు నుండి పాకాల ప్రవహించే పైపులైన్ పగిలిపోవడంతో ఖరీఫ్ పంటకు పాకాల నీరు తగ్గుముఖం పడుతుందని డిఈ రవీందర్ ను పైప్ లైన్ మరమత్తు పనులు వెంటనే పూర్తి చేసి రామప్ప నుండి పాకాలకు నీళ్ల తరలించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు రామప్ప నుండి పాకాల తరలించే పైప్ లైన్ పలిగి పోవడంతో మరమత్తు పనులను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం పాఖాల నీటిమట్టం 22 ఫీట్ల ఉందని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులను త్వరితగతిన పైప్ లైన్ లీకేజీ పనులను పూర్తిచేసి రామప్ప నుండి పాకాలకు నీటిని తరలించాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం డిఈ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో మరమ్మత్తు పనులు రానున్న నాలుగు, ఐదు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. పంప్ హౌస్ దగ్గర మోటర్లు సుమారు 60 రోజులు నడిస్తేపాకాలచెరువుకు 1.20టీఎంసీ నీటిని అందించగలమని తెలిపారు.

అనంతరంవారు స్థానిక ప్రజాప్ర తినిధులతో కలిసి పంప్ హౌస్‌ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, ఓబీసీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, ఖానాపురం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మోడెం ఎల్లాగౌడ్, ఎంపీటీసీలు బిక్కి లింగమ్మ మురళి, మంగలవారిపేట ఎంపీటీసీ ముడు పూల్ సింగ్ తదితరులు ఉన్నారు.



నగరంలో మ్యాన్‌హోల్స్ మూతలు మాయం

- 10 నెలలు గడిచినా పట్టించుకోని అధికారులు
- ప్రమాదల బారిన పడిన వాహనదారులు
- చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు



నవతెలంగాణ-వరంగల్

హన్మకొండ గుడిబండల్ ప్రాంతంలో మ్యాన్‌హో ల్స్‌మూతలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలిం చారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ రంగల్ మహానగరపాలక సంస్థ పరిధి ఎనిమిదవ డి విజన్ గుడిబండల్ ప్రాంతంలో సుమారు 10 మ్యాన్ హోల్స్ మూతలను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసినప్పటికీ, సుమారు 10 నెలల క్రితం గుర్తు తెలి యని దుండగులు మ్యాన్‌హోల్స్ మూతలను సైతం వి డువకుండా దొంగిలించారని తద్వారా చిన్నపిల్లలు చూసి చూడకుండా వెళ్ళినప్పుడు మ్యాన్‌హోల్‌లో పడే ప్రమాదం ఉన్నదని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌రోడ్,బ్రాహ్మణ వాడ,గుడి బండ ల్ ప్రాంతంలో వాహనాలు ఎక్కువ రద్దీ,మరో వైపు పా ఠశాలకు వెళ్ళే విద్యార్థులు కూడా ఎక్కు వగా వెళ్ళుతార ని, అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సం బంధిత అధికారులకు పలు మార్లు చెప్పిన ప్పటికీ కనీసం కన్నెత్తి చూడకుండా ఉన్నార ని పలువురు అనుకుంటు న్నా రు. పలుమార్లు వాహన దా రులు ప్రమాదాల బారిన పడి న సంఘటనలు కూడా లేకపోలేదు.

ఇప్పటికైనా సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు దుండడగులపై చర్యలు తీసుకొని ఏర్పాటు చేయాలని ప్రజలు అనుకుంటున్నారు

దుండగులు పై చర్యలు తీసుకోవాలి : స్వామి, గుడిబండల్

గుడిబండల్ ప్రాంతంలో కొంత మంది దుండగు లు మ్యాన్ హెూల్స్ మూతలు ఎత్తుక పోయారు. విషయం గురించి సంబంధిత అధికారులకు చెప్పిన ప్పటికీ, పర్యవేక్షిస్తున్న ప్పుడు కనీసం పట్టించు కో కుండా చూసి చూడనట్లు ఉంటున్నారు. ఇప్పటికైనా దుండగులు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

మ్యాన్‌హోల్స్‌పై మూతలు పెట్టాలి : రవి, గుడిబండల్

మ్యాన్ హెూల్స్ మూతలు లేక పోవడం వాహన దారులు ప్రమాదాల బారిన పడుతన్నారు.చిన్న పిల్లలు పాఠశాలకు వెళ్లి వస్తుంటే మ్యాన్ హెూల్స్ లో పడే దుస్థితి నెలకొన్నది.సంబంధించిన అధికారులు పట్టించుకొని దుండగులు పై చర్య లు చేపట్టి,మ్యాన్ హెూల్స్ పై మూతలు త్వరలో ఏర్పాటు చేయాలి.

న్యాయస్థానం ఆదేశాలను అనుసరించండి



నవతెలంగాణ-రాయపర్తి

పట్టా భూమిలో ప్రభు త్వ కాంట్రాక్టు పనులు చేయ కూదని, సంవత్స రంలో ఒక పంటకు రైతుబంధు ఇవ్వా లని రాష్ట్ర న్యాయస్థానం ఆ దేశాలు జారీ చేసిందని దా నిని అధికారులు తప్పక పా టించాలని మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన సయ్యద్ యాకుబ్ పాషా అన్నారు. శనివారం గ్రామంలోని బుజ్జన్న కుంట కట్టపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమతో పాటు తమ కుటుంబానికి చెందిన సయ్యద్ రశీద, సయ్యద్ ఫాసియోద్దీన్, సయ్యద్ నసిరుద్దీన్,సయ్యద్ నురోద్దీన్, సయ్యద్ షార్పుద్దిన్ లకు సర్వే నెంబర్ 158,157,163లో 59 ఎకరాల 39 గుంటల పట్టా భూమి ఉందని తెలిపారు. గతంలో తమ పూర్వీకులు ఈ స్థలంలో బొజ్జన కుంటను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాటి నుండి నేటి వరకు భూమి రికార్డులు తమ పేర్ల పైనే ఉన్నాయన్నారు. కొంతమంది ప్రజాప్రతినిధులు, అధికారుల రాజకీయంతో తమకు రైతుబంధు డబ్బులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరంలో ఒక పంటకు రైతుబంధు ఇవ్వాలని రాష్ట్ర న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు.

ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించమని.. కేసు కోర్టులో ఉండగానే ఓ ప్రజా ప్రతినిధి తమ భూమి మీదుగా రోడ్డు మార్గం ఏర్పాటు చేశారని తెలిపారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇష్టాను సారంగా రోడ్డువేశారని తమ తాతలు, తండ్రుల నుంచి సంక్రమించిన భూమిపై గత కొంత కాలంగా తమను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ భూమి అయినప్పటికీ రైతుబంధు పడకుండా అడ్డుకున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి తమ భూమి విషయంలో జులుం ప్రదర్శిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నురోద్దీన్, ఫాసియోద్దీన్, మైన్, ఇల్లందుల భగవాన్, బండారు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లతో కార్మిక వర్గానికి ముప్పు : తక్కళ్లపల్లి



నవతెలంగాణ-మట్టెవాడ

లేబర్‌కోడ్లతో కార్మిక వర్గానికి ముప్పు వాటిల్లుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు తక్కళ్ళ ప ల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. వరంగల్ జిల్లా ఎఐటి యు సి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన 2024 డైరీ ఆవిష్కరిం చి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను, కార్మికవర్గ సమస్యలను గాలికొదిలేసి కార్పొరేట్ సంస్థ లకు ఊడిగం చేస్తోందన్నా రు. సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకుఅను కూలంగా ఉండే విధంగా శ్రామికుల శ్రమను దోచే విధంగా తయారు చేసి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తోందని విమర్శించారు. పోరాటం చేసి బ్రిటిష్ కాలంలోనే సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కో డ్లుగా విభజించడం సిగ్గు చేటన్నారు. ఎన్నోపోరాటాలు ఎన్నోత్యాగాల ఫలితంగా ఏర్పడిన 8గంటల పనిదినాన్ని అవహేళన చేసే విధం గా కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాల్లో 12 గం టల పనిదినాన్ని అమలు చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెప్పిన కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా కాం ట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల శ్రమను దోచుకుంటు న్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఇల్లు లేని కార్మికు లకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని, ఆటో కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, మెడికల్ కాంట్రాక్టులో పని చేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డ్ పేషంట్ కేర్ శానిటేషన్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇస్తూ జీవో 61ప్రకారము వారికి వేతనాలు చెల్లించాలని, థర్డ్‌పార్టీ కాంట్రాక్టు లేకుండా అవుట్సోర్సిం గ్ కార్మికులుగా వారిని గుర్తించాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ మేకల రవి, సిపిఐ జిల్లా సహా య కార్యదర్శి షేక్ భాషమియా, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ , జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, ఆఫీస్ బేరర్లు గుంపెల్లి మునీశ్వర్, దండు లక్ష్మణ్, గుండె బద్రి, సంగిఏలేందర్, ఎండి.యాకోబ్, జిల్లా సమి తి సభ్యులు జన్ను శంకర్, విక్టోరియా చందు, తదితరులు పాల్గొన్నారు.

కివి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-మట్టెవాడ

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కరీమాబాదులోని కివి పాఠశాలలో ముగ్గుల పోటీలు గాలిపటాల ఫెస్టివల్ నీ పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మా ట్లాడుతూ ధాన్యపు సిరులు రైతుల ఇంటికి వచ్చిన సందర్భంగా తెలుగు ప్రజలు సంక్రాంతి పండుగను జరుపుకుంటామని అన్నారు. గొబ్బెమ్మలు రంగురంగుల ముగ్గులు, గంగిరెద్దుల ఆటలు సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్,



డైరెక్టర్ దాసి రజనీ, పాఠశాల అధ్యాపక బందం తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ ఆధునీకరణకు ప్రజల అవస్థలు

నవతెలంగాణ-సుబేదారి



ఆధార్ అప్డేట్ కు జనాల అవస్థలు పడుతున్నారు.ఒక వైపు రేషన్ కు ఈ కే వై సి జనవరి 31 గడువులోగా చేసుకోవాలనే నిబంధన ఉండగా జనాలు ఆధార్ సెంటర్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఒక వైపు సర్వర్ డౌన్ ఉంటుంది. టోకెన్ సిస్టం పెట్టి కొద్ది మందికే ఇస్తున్నారు. టోకెన్లు కూడా అమ్ముకుంటున్నారు. విద్యార్థులకు సెలవులు కావడంతో ఆధార్ సెంటర్లో శనివారం రద్దీ ఎక్కువగా ఉంది. ప్రజలు ఆధార్ అప్డేట్ కు అన్ని మీసేవ కేంద్రాలలో ఉంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ ఈ కే వై సి గడువు పెంచాలని కోరుతున్నారు. సెలవులలో కూడా ఆధార్ అప్డేట్ సెంటర్లు పనిచేసేల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

నేడు ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్లో కైట్ ఫెస్టివల్

నవతెలంగాణ-సుబేదారి



నేడు హన్మకొండ ఆర్ట్సఅండ్ సైన్సు కాలేజి గ్రౌండ్ లో కైట్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ కోరారు. ఈ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల జనవరి 14న హన్మ కొండ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజి గ్రౌండ్‌లో ఉదయం 9 గంటల నుండి 5గంటల వరకు కైట్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ కైట్‌ఫెస్టివల్‌కి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్లు,ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నత అధికారులు పాల్గొంటారు అని తెలిపారు.

కైట్ ఫెస్టివల్ లో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్రదర్శిస్తారని, వీక్షకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, అందరూ ఆహ్వానితులేనని కలెక్టర్ తెలిపారు.

అగ్రంపహాడ్ జాతరకు రూ.59.65 లక్షలు మంజూరు

- సీఎంను మంత్రి కొండా సురేఖతో కలిసిన ఎమ్మెల్యే రేవూరి
- నిధులు విడుదల చేస్తూ వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వులు



నవతెలంగాణ-ఆత్మకూరు

అగ్రంపహాడ్ మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఇంతవరకు జరగని విధంగా ఈసారి అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు రంగం సిద్ధమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చొరవతో హన్మకొండ జిల్లా ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్ లో భక్తుల సౌకర్యార్థం సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.59.65లక్షల నిధులను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్.2 ను విడుదల చేసి ఉత్తర్వులు జారీ చేశారు. జాతర నిర్వహణకు సంబంధించి గతనెల డిసెంబర్ 23న అగ్రంపహాడ్ లోని సమ్మక్క-సారలమ్మ గద్దెల దగ్గర జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశం సత్ఫలితాన్నిచ్చింది. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పారిశుధ్యంతో పాటు రోడ్లు ఇతర వసతుల ఏర్పాట్లకు రూ.59.65 లక్షల నిధులు అవసరమని గుర్తించారు. జాతర అంశంపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పట్టుబట్టారు. జాతర విశిష్టతను దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రికి విన్నవించి అభ్యర్థించి నిధులను రాబట్టారు. ఫిబ్రవరి 21 నుండి 24వరకు ములుగు జిల్లాలోని మేడారం జాతరతో పాటు ఏకకాలంలో నిర్వహించే అగ్రంపహాడ్ లోని మినీ-మేడారం జాతరకు భారీగా ఏర్పాట్లు చేయనున్నట్లు రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలియజేశారు. తన విజ్ఞప్తికి స్పందించి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, సహకరించిన మంత్రి కొండా సురేఖలకు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు.

ఈ నిధులతో జాతర భక్తులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ మేడారం జాతరగా జరిగే ఈ జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ ఇతర జిల్లా నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని చెప్పారు. భక్తులరద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందపరచిందని దాన్ని అమలు చేయడం కోసం ప్రభుత్వాన్ని శాసనమండలిలో అడగాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని కోరారు. శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హనుమకొండకు వచ్చిన సందర్భంగా ఆయనను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి కలసి నిరుద్యోగ యువత సమస్యలపై శాసనమండలిలో స్పందించాలని కోరారు. బిఆర్ఎస్ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు రాకుండా పోయాయని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వహించిందని, ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వాన్ని ఓడించి, ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించారని, నిరుద్యోగ యువతకు విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం శాసన మండలిలో ప్రశ్నించాలని, పెండింగ్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ ఉన్నాయని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని, డీఎస్సీ ప్రకటిస్తానని, ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పినా ప్రభుత్వ హామీ ల అమలు కోసం ఒత్తిడి చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

మిషన్ హాస్పిటల్ దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సామల జయప్రకాశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాశ్ హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కేతిడి దీపక్ రెడ్డి శనివారం హన్మకొండ మిషన్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కూతురు డాక్టర్ నాయిని గోదారెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7 వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, బంక చంద్రశేఖర్, ఎస్.సి. డిపార్టుమెంటు హన్మకొండ అధ్యక్షురాలు తాళ్లపల్లి మేరీ, 5 వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, బొంతసు జాత, కొంటె సుకన్య, అనిక్ష, ఇందిరా, కవిత, స్వరూప, మానస్, బొంత సారంగం, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులను మూసివేయాలి : బీకేఎంయూ

నవతెలంగాణ-హన్మకొండ



ప్రజల జీవితాలను సర్వనాశనం చేస్తున్న బెల్టు షాపులను పూర్తిగా రద్దుచేసి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని భారతీయఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్లెల్లో పట్టణాల్లో నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా బెల్టు షాపులను నిర్వహిస్తూ మద్యాన్ని ఏరులుగా పారిస్తూ రైతుకూలీల అసంఘటితరంగ కార్మికుల యువకుల మద్యానికి బానిసలుగా చేసి రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మార్చిన నేపథ్యంలో బెల్టు షాపులను పూర్తిగా రద్దు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే అమలు పరిచేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రాష్ట్రంలో లక్షకు పైగా బెల్టు షాపులు మద్యం అమ్మకాలను కొనసాగిస్తున్నాయన్నారు . తెల్లవారకముందే మొదలై రాత్రి వరకు బెల్ట్ షాపుల మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న ఈ దందా మూడుపూలు ఆరు కాయలుగా విలసిల్లుతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు తగిన చర్యలు తీసుకోవడం లేదోఅందరికీ తెలిసిందేనన్నారు.

ఈ దుర్వ్యసనానికిగురైన వారెందరో ఇల్లు ఒళ్ళుగుల్లై అనారోగ్యాల పాలై ప్రాణాలు కోల్పోయినారని, వారి భార్యపిల్లలు, కుటుంబ సభ్యులు పడుతున్న బాధలు వర్ణనా తీతమన్నారు. ప్రజాసంక్షేమాన్ని, ఆరోగ్యాన్ని కాంక్షించే ఏప్రభుత్వమైనరాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే వనరుగా మద్యాన్ని చూడడం సరైనది కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని బెల్టు షాపులను పూర్తిగా రద్దు చేసేందుకు చర్యలు చేపట్టాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

అక్కంపేట, పెద్దాపూర్‌లను సందర్శించిన ఆర్డీఓ



నవతెలంగాణ-ఆత్మకూరు

జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశాల మేరకు శనివారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ , అక్కంపేట గ్రామాల రెవెన్యూ లకు సరిహద్దులను డిఐఓఎస్ అధికారి పవన్ కుమార్ పరకాల ఆర్డిఓ శ్రీనివాసులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దాపురం గ్రామంలో సర్పంచ్ కమల అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. గతవారం రోజుల క్రితం ఆయా గ్రామాల్లో గ్రామ సభలను ఏర్పాటు చేసి, ప్రజల అభిప్రాయ సేకరణ అధికారులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు ద్వారా విన్నవించుకున్నారు. ఆయా గ్రామాలలో సరిహద్దు ప్రాంతాలను చెరువులను పరిశీలించారు. ప్రజలు ఇచ్చిన నివేదికను జిల్లా కలెక్టర్ అందిస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి జడ్పిటిసి కక్కెర్ల రాధిక సర్పంచ్ సావేరికముల ఎంపిటిసి రమేష్ ఎస్సై ప్రసాద్, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-గీసుగొండ



వరంగల్ మహానగర పరిధిలోని 15 వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వరంగల్ కార్యాలయంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షుడు మామిడాల రమేష్ బాబు ఆయనవెంట ఏ.కుమారస్వామి, ఈ.రాజయ్య, కె.రాజగోపాల్, టి.వైద్యనాథ్, ఆకుల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి తదితరులు వున్నారు.

రామమందిరం పేరుతో బీజేపీ రాజకీయం : సీపీఐ



నవతెలంగాణ-హన్మకొండ

కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు అయోధ్యలో రామ మందిరం ప్రారంభాన్ని బీజేపీ రాజకీ యం చేస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రామ మందిరం పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మనోభావాలను బీజేపీ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. దేశంలో నిరుద్యోగం, ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు కొరవడి, ఆర్థిక వ్యవస్థ పతనమవుతున్న తరుణంలో వీటి నుండి ప్రజల దష్టిని మరలించేందుకు బీజేపీ రామ జపం చేస్తున్నదని అన్నారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడి దారులకు మాత్రమే ఊడిగం చేస్తూ దేశంలో సంపన్న వర్గాల కొమ్ము కాశారని అన్నారు.మరోవైపు పెట్రోల్,డీజిల్,గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచి పేదలపై పెను భారం మోపారని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన మోడీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకే నాటకాలు ఆడుతున్నారని, ప్రజలు బీజేపీ, మోడీ ప్రభుత్వ నాటకాలు గమనించి రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, నాయకులు కొట్టెపాక రవి,దీనా, రాజమణి, బత్తిన సదానందం, కొట్టె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యూనివర్సిటీలో డిగ్రీ, పీజీ అడ్మిషన్లు

నవతెలంగాణ-సుబేదారి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ మొదటి సంవత్సరం అలాగే పీజీ మొదటి సంవత్సరం కొరకు అడ్మిషన్లు ప్రారంభమైనట్టు హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్సఅండ్‌సైన్స్ కళాశాల , యూనివర్సిటీ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజు పేర్కొన్నారు. అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 31 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అడ్మిషన్ల కొరకు ఏదైనా టీఎస్ ఆన్లైన్ లేదా మీసేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని, వెరిఫికేషన్ కొరకుఏ అధ్యయన కేంద్రంలో అడ్మిషన్ తీసుకుంటారో ఆఅధ్యయన కేంద్రానికి వెళ్లి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. అలాగే ఏదైనా మీసేవ కేంద్రాలలో లేదా టీఎస్ ఆన్లైన్ సెంటర్లలో ఫీజు చెల్లించి రసీదులు పొందాలన్నారు. దరఖాస్తు ఫారం అధ్యయన కేంద్రంలో సమర్పించాలన్నారు.

పూర్తి వివరాల కొరకు యూనివర్సిటీ వెబ్సైట్ను **www.braouonline.com** సందర్శించాలని లేదా కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ హనుమకొండ, సీకేఎం డిగ్రీ కాలేజీ వరంగల్ అలాగే పరకాల, నర్సంపేట, మహబూబాద్, తొర్రూర్, భూపాలపల్లి, ములుగుఎ జనగాం, ఏటూర్ నాగారం జిల్లాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాలను సందర్శించవచ్చని సూచించారు.

17 వరకు డిగ్రీ పరీక్ష ఫీజుకు గడువు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వారి డిగ్రీ రెండో సంవత్సరం, మూడో సెమిస్టర్ అలాగే డిగ్రీ మూడో సంవత్సరం వారి ఐదో సెమిస్టర్ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించుటకు ఈనెల 17 ఆఖరి తేదీ. 500 అపరాధ రుసుముతో 23వ తారీకు ఉన్నట్టు పేర్కొన్నారు. పరీక్ష ఫీజును ఏదేని టీఎస్ ఆన్లైన్ సెంటర్ లేదా మీసేవ కేంద్రాల్లో కానీ చెల్లించి రసీదును పొందాలని సూచించారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి ఫీజులు చెల్లించాలని పేర్కొన్నారు.

అందుబాటులో పీజీ రెండు స్పెల్ పరీక్షల హాల్ టికెట్లు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలో బి ఎల్ ఐ ఎస్ సి, ఎం ఎల్ ఐ ఎస్ సి మరియు పీజీ విద్యార్థులకు సంబంధించిన స్పెల్-2 పరీక్షలు ఈనెల 17 నుంచి జరిగే పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులో వచ్చాయని పేర్కొన్నారు. పరీక్షల హాల్ టికెట్లు కొరకు యూనివర్సిటీ వెబ్సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ బీఆర్ఏఓయూ. ఆన్లైన్.ఇన్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి, హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు.

31 వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపు గడువు ...

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ రెండో సంవత్సరం, మూడో సంవత్సరం అలాగే పీజీ రెండో సంవత్సరం ట్యూషన్ ఫీజు చెల్లించుటకు గడువు తేదీని పొడగించినట్లు వారు పేర్కొన్నారు. ఈ నెల 31 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎవరైనా ఫీజులు చెల్లించని వారు ఉంటే ఆన్లైన్ సెంటర్లో కానీ లేదా మీసేవ కేంద్రాలలో ఫీజులు చెల్లించి రసీదును పొందాలని సూచించారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి ఫీజు చెల్లించాలని సూచించారు.

క్రీడలతోనే యువతలో సత్ప్రవర్తన : ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి



క్రీడలతోనే యువతలో సత్ప్రవర్తన అలవడుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని మడిపల్లిలో స్థానిక సర్పంచ్ చిర్ర సుమలతవిజయ్‌కుమార్ కుటుంబ సభ్యులు చిర్ర చేరాలుజయలక్ష్మి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న మడిపల్లి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటముల పట్ల సమదృష్టి కలిగి ఉండాలన్నారు. ప్రతిగెలుపు సంతోషాన్ని ఇస్తే ప్రతి ఓటమి అనుభవాన్ని ఇస్తుందన్నారు. ఈ అనుభవంతోనే గొప్ప క్రీడాకారుడుగా రాణించవచ్చన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. క్రీడలతోనే మానసికోల్లాసంతో పాటు క్రమశిక్షణ, లక్ష్య సాధన పెంపొందుతాయన్నారు. ఒక జట్టు విజయం సాధించాలంటే ప్రతి క్రీడాకారుడు తన నైపుణ్యాన్ని ప్రదర్శించి సమిష్టి కృషితోనే విజయాన్ని సాధించగలడన్నారు. ప్రతి యువకుడు గొప్ప క్రీడాకారుడుగా రాణించి తమ జట్టు విజయానికి శక్తివంచన లేకుండా కృషిచేసి విజయం సాధించాలన్నారు. జీవితంలో వచ్చే సమస్యలను అధిగమించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిర్ర సుమలతవిజయ్‌కుమార్, జోరుక పూల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, కిసాన్ సెల్ కన్వీనర్ పింగిళి వెంకట్రాంనర్సింహారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ తోకల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెల్దండి శ్రీరాములు, రావుల శ్రీకాంత్, పోరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, రాజు, కృష్ణమూర్తి, చిలువేరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీపై అవిశ్వాసానికి రెడీ

- నోటీసులు జారీ..30న సమావేశం..

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట మున్సిపల్ చైర్పర్సన్ గుంటి రజనీ పై అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధమైంది. బీఆర్ఎస్ కు చెందిన 14 మంది కౌన్సిలర్ లు అవిశ్వాసం ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ కు సంతకాలు చేసి అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ మున్సిపల్ చట్టం-2019 ప్రకారం ఈ నెల 30న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు 24 మంది కౌన్సిలర్, ఒక ఎక్స్‌అఫిషియో మెంబర్ (ఎమ్మెల్యే)కు కమిషనర్ నాయిని వెంకటస్వామి నోటీసులు జారీ చేశారు. మున్సిపల్ లో మొత్తంగా 24 మంది కౌన్సిలర్ లు ఉండగా 16 మంది బీఆర్ఎస్‌కు చెందిన వారు, 6గురు కాంగ్రెస్, ఇద్దరు ఇండిపెండెంట్ కౌన్సిలర్ లు ఉన్నారు. ఇద్దరు ఇండిపెండెంట్ కౌన్సిలర్ లు ప్రస్తుతం బీఆర్ఎస్ లో కొనసాగుతున్నారు. 24 మంది కౌన్సిలర్‌లతో పాటు ఎక్స్‌అఫిషియో మెంబర్ కూడా అవిశ్వాస ఓటింగ్ లో పాలొనవచ్చు. 30న చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం నెగ్గాలంటే 2/3 మెజారిటీ కావాల్సి ఉంది.17 మంది అవిశ్వాసానికి మద్దతుగా ఓటింగ్ లో పాల్గొంటేనే నెగ్గె అవకాశం ఉంది. బీఆర్ఎస్ కౌన్సిలర్ లలో ఎంతమంది హాజరై అవిశ్వాసానికి అనుకూలంగా ఓటేస్తారనేది సందిగ్ధత గా మారింది. ఇక కాంగ్రెస్ ఈ అవిశ్వాస సమావేశానికి దూరంగా ఉంటున్నట్లు సమాచారం. అవిశ్వాసం పూర్తిగా బీఆర్ఎస్ లో అంతర్గత విభేదాలకు సంబంధించిన అంశమని కొట్టిపారేస్తున్నట్లు తెల్సింది.నిన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ కే ప్రజలు అవిశ్వాసం పెట్టినందున ప్రత్యేకించి ఒక్క చైర్పర్సన్ కే అవిశ్వాస తీర్మానం పెట్టి కుర్చీ దింపాల్సిన పనిలేదని ఓ కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యానించడం కొసమెరుపు. మున్సిపల్ చైర్పర్సన్ అవిశ్వాసం వీగినా, నెగ్గినా.. తాజా పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ లో భారీ చిలుకలు మొదలయ్యే అవకాశం లేకపోలేదని పలువురు చర్చించుకుంటున్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కొత్త సంపత్‌రెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నెక్కొండ మండల అధ్యక్షులు కొత్త సంపత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కత్తుల సదానందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫోరం రాష్ట్ర నాయకురాలు పోతు జ్యోతిరెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షులుగా మాదాసు యాకయ్య, శాడా అనితారెడ్డి, పరిపాటి ఇంద్రసేనారెడ్డి, ముడుసు కొమ్మాలు, ప్రచార కార్యదర్శులుగా కొనిజేటి బిక్షపతి, కందిక వెంకటయ్య, డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, అల్లి యాదగిరి, ఉమాదేవి, తాళ్లూరి తిరుపతిలను ఎన్నుకున్నారు.

వృద్ధులు, పిల్లలు, పశువులపై పిచ్చికుక్కల దాడి





నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సర్వాపూర్, కౌకొండ గ్రామాలలో పిచ్చికుక్కలు స్వైరా విహారం చేస్తూ పశువులపై అలాగే వృద్ధులు, పిల్లలపై దాడి చేసి గాయపరిచాయి. అలాగే పాలిచ్చే గేదెలను కుక్కలు కరవడంతో గేదే పాలు తాగడానికి కూడా ప్రజలు జంకుతున్నారు. సర్వాపూర్ గ్రామంలో ఇద్దరు వద్ధులపై అలాగే ఐదు పశువులపై దాడి చేశాయి. కౌకొండ గ్రామంలో ఇద్దరు పిల్లలపై అలాగే మూడు పశువులపై దాడి చేశాయి. గత సంవత్సరం నుండి వింత రోగాలతో కుక్కలు చూడడానికి వికారంగా స్కిన్ ఇన్ఫెక్షన్లతో భయంకరంగా కనిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు, నాయకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. రెండు గ్రామాలలో కుక్కకాటుకు గురైన వారు ఎలాంటి అనారోగ్య పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందో తెలియక ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామాలలో కుక్కలు లేకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

పోపా 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం వద్ద పోపా 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు పోపా జనగామ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి గుడిలో పద్మశాలీలు ప్రత్యేక పూజలు చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంట్రాక్టర్ దోర్నాల శ్రీహరి, కెఎల్ఎన్ స్వామి, పద్మశాలి సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోపోపా జనగామ ఉపాధ్యక్షులు ఏల జనార్దన్, కాముని శ్రీనివాస్ బాబు, దోర్నాల కుమార్, ప్రధాన కార్యదర్శి ఎక్కడ దేవి సింహాద్రి, కోశాధికారి బిట్ల విజయ్ కుమార్, అధికార ప్రతినిధి పిట్టల సతీష్, కాముని రాము తదితరులు పాల్గొన్నారు.

నార్కెట్‌పల్లీ టూ ఐనవోలు పాదయాత్ర



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తాము కోరుకున్న కోరికలు నెరవేరాలన్న లక్ష్యంతో తమకు ఇష్టమైన దైవం కొరకు కొందరు 40 రోజులు మాలధారణతో కూడినదీక్షలో ఉంటారు. కొందరు మౌనవ్రతం పాటిస్తారు.ఇదే తరహాలో నల్గొండ జిల్లాకు చెందిన ఏడుగురు యువకుల బృందం నార్కెట్‌పల్లె నుండి హనుమకొండ జిల్లా ఐనవోలు జాతరకు పాదయాత్రగా బయలుదేరారు. శుక్రవారం ఉదయం నార్కెట్‌పల్లిలో బయలుదేరిన వీరి పాదయాత్ర శనివారం పాలకుర్తికి చేరుకుంది. యస్.మహిపాల్ రెడ్డి నాయకత్వంలో సాగుతున్న వీరి ప్రయాణం ఆదివారం ఉదయం ఐనవోలుకు చేరుతుందని వారు తెలిపారు. ఐనవోలు మల్లికార్జున స్వామి తమ ఇలవేలుపు అని ప్రతీ సంవత్సరం కూడా సంక్రాంతికి ఇదే విధంగా వస్తుంటామని వారు తెలిపారు. బృందంలో ఎస్.వెంకటాచారి, జి.పరమేష్, జి.నాగరాజు, బి.నితిన్, ఇ.మత్స్యగిరి, ఏ.శివశంకర్ తదితరులు ఉన్నారు.

కార్మిక, కర్షకుల పక్షపాతి 'నవతెలంగాణ' దినపత్రిక

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

కార్మిక, కర్షకుల పక్షపాతిగా నవతెలంగాణ పత్రిక ప్రధాన భూమిక పోషిస్తుందని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవతెలంగాణ-2024 సంవత్సరం క్యాలెండర్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి మండల కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతి రెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీయడంలో నవతెలంగాణ నిరంతరం కృషి చేస్తుందన్నారు. పేద వర్గాల అభ్యున్నతి కోసం ప్రజల గొంతుకై నవతెలంగాణ పత్రిక ప్రధాన భూమిక పోషిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలను వెలికితీయడంతో పాటు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నవతెలంగాణ పని చేస్తుందన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా నవతెలంగాణ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, పాలకుర్తి మండల నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, పోగు శ్రీనివాస్, పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, లోనే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, మాజీ ఎంపీపీలు కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాక సోమయ్య, చిదురాల ఎల్లయ్య, నవతెలంగాణ విలేకరులు గుగులోతు దేవోజి, మాసంపల్లి నాగయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డి, గుగులోతు నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అస్తవ్యస్తం - అగమ్య గోచరం..!?

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా సచివాలయమైన కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న రోడ్డుపై ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతుంది. ఆ రోడ్ వెంట నిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రయాణం అంటేనే బెంబేలెత్తుతున్నారు. అంతా ఆగమ్య గోచరంగా తయారైంది. అటు అధికారులు కానీ, ఇటు ప్రజాప్రతినిధులు కానీ, స్థానిక సంస్థల పాలకవర్గాలు కానీ పట్టించుకోకపోవడం, రహదారరుల విస్తరణలో ముందుచూపు, సరైన ప్రణాళికలు లేకపోవడం లాంటి కారణాలు ఈ దుస్థితిని తీసుకొచ్చాయని ప్రయాణికులు వాపోతున్నారు.

జిల్లా కేంద్రమైన జనగామ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఆర్టీసీ కాలనీ ఉంటుంది. ఆ కాలనీ లింగాలగణపురం మండలం నెల్లుట్ల గ్రామ పరిధిలో ఉంది. జనగామ పట్టణానికి అనుకొని ఉండడంతో నెల్లుట్ల గ్రామం అంతా జనగామ పరిసరాల చుట్టూ విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే హైదరాబాద్-హనుమకొండ ప్రధాన రహదారి బైపాస్ రోడ్డు ఆర్టీసీ కాలనీ ఆవలి వైపు నుండి వెళుతుంది. అంటే నెల్లుట్ల గ్రామ సమీపం నుండి అన్న మాట. ఈ నేపథ్యంలో నెల్లుట్ల గ్రామాన్ని ఆనుకొని గణేష్ టౌన్ షిప్ పేరుతో ఓ కాలనీ వెలిసింది. ఆ కాలనీలో ప్రస్తుతం 122 కుటుంబాలు నివసిస్తున్నాయి. వారంతా నిత్యం వివిధ పనుల కోసమో, విధుల నిర్వహణ కోసమో జనగామకు వచ్చి పోతుంటారు. జనగామ నుండి నెల్లుట్లకు వెళ్లే దారిలో ఆర్టీసీ కాలనీ వద్ద ప్రారంభమయ్యే ఫ్లైఓవర్ గణేష్ టౌన్షిప్ వద్ద ముగుస్తుంది. ఆ కాలనీలోకి వెళ్లేందుకు రోడ్డును క్రాస్ చేయాల్సి ఉంటుంది. అక్కడ కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతే కాకుండా ఆర్టీసీ కాలనీ వద్ద ప్రారంభమయ్యే ఫ్లైఓవర్ అటువైపు ప్రయాణికులకు కానీ, ఇటువైపు ప్రయాణికులకు కానీ అనుకూలంగా లేదు. సూర్యాపేట రోడ్డు నుండి వచ్చే ప్రయాణికులు హనుమకొండ వెళ్లేందుకు ఫ్లైఓవర్ దిగి కుడి వైపుకు వెళ్లాలి. ఈ సూర్యాపేట రోడ్డు వైపు నుండి ఎక్కువగా భారీ వాహనాలే వస్తుంటాయి.అవి కుడివైపుకు తిరిగే సమయంలో ట్రాఫిక్ నిలిచిపోతుంది. జనగామ పట్టణాన్ని ఆనుకొని నెల్లుట్ల పరిధిలో ఉన్న శ్రీనివాస కాలనీ నుండి ఫ్లై ఓవర్ వరకు వీధి దీపాలు లేక చిమ్మ చీకటి అలుముకుంటుంది. ఇటు జనగామ మున్సిపాలిటీ కానీ, అటు నెల్లుట్ల గ్రామపంచాయతీ కానీ వీధి దీపాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం లేదు. వేల కొద్దీ రూపాయలను మాత్రం గ్రామపంచాయతీ ముక్కు పిండి పన్నుల రూపంలో వసూలు చేసుకుంటుంది. వసూలు చేసిన పన్నులతో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలకు ఉందన్న విషయాన్ని పాలకవర్గాలు తెలుసుకోవాలి. ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు, రహదారుల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపాలిటీ-గ్రామపంచాయతీ పాలకవర్గాలు సమన్వయంతో పనిచేసినప్పుడే జనగామ-నెల్లుట్ల ప్రధాన రహదారిపై ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఉంటుందని ఆ దారిలో ప్రయాణించే ప్రయాణికులు అభిప్రాయ పడుతున్నారు.

అక్కడ ప్రయాణమంటేనే భయానకం



లక్ష్మాపూర్‌లో సంక్రాంతి ఆటల పోటీలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

సంక్రాంతి సందర్భంగా మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బాలరెడ్డి శనివారం ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంభంగా ఆయన మాట్లాడుతూ యువకులకు క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయనిన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో యువతీ, యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు నూకల మహేష్ రెడ్డి, నూకల మధుసూదన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, రమేష్ రెడ్డి, వివేక్ రెడ్డి, ఇమ్మడి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



మసీదు నిర్మాణం కొరకు ఎంపీపీ విరాళం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని కట్కూర్ గ్రామంలో పీరీల మసీదు నిర్మాణం కొరకు మన ఎంపీపీరాజన్న రూ.5016లను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎండి జమాలుద్దీన్, ఎండి అజీముద్దీన్, రెడ్డెం విదేయ్ కుమార్, గద్దల యాదగిరి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

పొలాల వద్ద విద్యుత్ తీగలు అమర్చడం నేరం

- ఎస్ఐలు గుర్రం కృష్ణ ప్రసాద్, షేక్ మస్తాన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ/ గోవిందరావుపేట



రైతులు వారి పంట పొలాల రక్షణ కోసం విద్యుత్ తీగలు అమర్చడం నేరంగా పరిగణించబడుతుందని ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు పంట పొలాలకు పెడుతున్న విద్యుత్ తీగలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ముఖ్యంగా అడవి జంతువుల నుంచి రక్షణ కోసం కొంత మంది రైతులు పంట పొలాలకు కరెంటుతో కూడిన ఫెన్సింగ్ వేయడం జరుగుతుందని, ఎవరైనా రైతులు రాత్రి వేళలో వారి పంట పొలాల దగ్గరికి వెళ్లే క్రమంలో అట్టి కరెంటు షాక్ గురై మరణించే అవకాశం ఉందన్నారు. ఇటీవల కాలంలో ములుగు మండలంలోని ఒక రైతు రాత్రి వేళలో పంటపొలాలకు వెళుతున్న క్రమంలో కరెంటు ఫెన్సింగ్ షాక్‌కు గురై మరణించడం జరిగిందని తెలిపారు. రైతులు ఎవరు కూడా అడవి జంతువుల నుంచి రక్షణ కోసం పంట పొలాలకు కరెంటుతో కూడిన ఫెన్సింగ్ వేయకూడదు అని అలాఎవరైనా చేసినట్లయితే వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకొనబడుతాయని హెచ్చరించారు. అలాగే కొంత మంది వేటగాళ్లు కూడా ఈ విధంగా కరెంట్ పెట్టి అడవి జంతువులను గతంలో వేటాడుతున్నారని సమాచారం ఉందన్నారు. కరెంటు ఉచ్చులు పెట్టి వేటాడుతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామాలలో జరిగే కోడి పందాలు, పేకాట, గుడుంబా తయారీ,అమ్మకదారుల గురించి, గంజాయి వినియోగం అమ్మకం దారుల గురించి ఏటూరునాగారం పోలీసు వారికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, అలాంటి విషయాలు చెప్పిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సర్పంచ్, ఎంపీటీసీలను కోరారు. యువత గ్రామాల్లోని చెరువులు, వాగుల వద్దకు పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రామ్మూర్తి పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం.!.

సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా..? జరభద్రం తగు జాగ్రత్త తీసుకోవాలని పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.కె మస్తాన్ అన్నారు. శనివారం మండల ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి తగు సలహాలు సూచనలు చేశారు. పోలీసు శాఖ వారి సూచనలు పాటించి దొంగతనాలు నియంత్రణకు మండల ప్రజలు సహకరించాలన్నారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని, రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేశామని ఈ విషయంలో మండల పరిధిలోని ప్రజలు అందరూ కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసుస్టేషన్ అధికారులకు తెలిజేయాలన్నారు.

వీలైతే హెూం అలారం సిస్టంను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు.



లారీల యజమానులపై కేసు నమోదు

నవతెలంగాణ-వాజేడు

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక లోడుతో ఇసుకను తరలిస్తున్న లారీలను అదుపులోకి తీసుకోని కేసులు నమోదు చేసినట్లు వాజేడు ఎస్సై వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాపురం నుంచి జగన్నాదపురం వైపు అతివేగంగా అజాగ్రత్తగా వస్తున్నటువంటి అధిక ఇసుకలోడుతో కూడిన 11 లారీలను తనిఖీ చేయగా ప్రతీ లారీలో ప్రభుత్వ డిడి ప్రకారం ఉండవలసిన బరువు కంటే అదనంగా నాలుగు నుంచి ఐదు టన్నుల ఇసుకను తరలిస్తున్నట్లుగా గుర్తించారు. ఈ లారీలు వెంకటాపురం మండలం మొర్రవానిగూడెం, ఒంటిచింత గూడెం ఇసుక ర్యాంపులకు సంబంధించినవిగా గుర్తించి వెంటనే ఇట్టి లారీలను వాజేడు పోలీస్‌స్టేషన్‌కు తరలించి చట్టప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వాజేడు మండల పరిధిలోని ఇసుక ర్యాంపుల నుంచి ప్రభుత్వ నిర్దేశించిన ఇసుక కంటే ఎవరైనా అధికంగా తరలించినట్లయితే వారిపైన చట్ట రీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

శ్రీహరి సేవలు అభినందనీయం : బడే జ్యోతి

నవతెలంగాణ-మంగపేట



సోషల్ మీడియా ఇన్చార్జిగా గుడివాడ శ్రీహరి అందించిన సేవలు అభినందనీయమని జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు.శనివారం మానవ సేవ యూత్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగజ్యోతి శ్రీహరికి జ్ఞాపికను అందజేసి మాట్లాడుతూ ప్రజలకు, మీడియాకు సకాలంలో సమాచారం అందించడంలో శ్రీహరి ముందుడేవాడని తెలిపింది. మానవ సేవ యూత్ నిర్వహించిన ఉత్తమ సోషల్ మీడియా ఇంచార్జి కాంటెస్టులో శ్రీహరి మొదటి స్థానంలో నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జీ చల్లగురుగుల తిరుపతి, బీసా సాంబయ్య, గంధం కిషోర్, గౌని రమేష్, ముప్పారపు సందీప్, పూజారి సతీష్, మద్దెల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి ఇద్దరు మృతి - ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- తాడ్వాయి

మోటార్ సైకిల్ తప్పి అడవిలోకి దూసుకెళ్లిన సంఘటనలో ఇద్దరు మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాకకు చెందిన పోతుగంటి వంశీ(23), ఎల్తూరి పవన్(22)లు అక్కడికక్కడే మృతి చెందారు. మామిడి భాస్కర్ తీవ్ర గాయాలపాలై వైద్యం పొందుతున్నాడు. తీవ్రగాయాల పాలై అపస్థితిలో ఉన్న మామిడి భాస్కర్‌ను 108 ద్వారా ములుగు ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. తాడ్వాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ముమ్మరంగా సాగుతున్న ఊరట్టం కాజువే పనులు

నవతెలంగాణ-తాడ్వాయి

వచ్చే నెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరుగు మేడారం మహాజాతర అభివృద్ధి పనుల్లో భాగంగా మేడారంలోని ఊరటం ఖాజేవే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సుమారు 25 లక్షలతో పనులు పగడ్బందీగా పర్మనెంట్ పనులు నిర్వహిస్తున్నారు. గతంలో ఇసుక బస్తాలతో తాత్కాలిక కాజ్వే వేసేవారని పెద్ద పెద్ద కాంక్రీట్‌తో పెర్మనెంట్ పనులు నిర్వహిస్తున్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డిఈ బీ చందర్, ఏఈ రాములు దగ్గరుండి పనులు నిర్వహిస్తున్నారు. ఈ కాజ్వే నిర్మాణంతో కొండాయి నుండి గోవిందరాజు వనదేవతను తీసుకువచ్చేటప్పుడు, చిన్నబోయినపల్లి నుండి మేడారానికి వచ్చే ప్రైవేట్ వాహనాలకు, భక్తులకు రహదారి సులువుగా ఉంటుంది. ఎంతోమంది భక్తులకు సౌకర్యార్థంగా ఉంటుంది.

పతంగులు ఎగిరేసే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలి : విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

సంక్రాంతి పండగ సందర్భంగా పతంగులు ఎగురవేసే పిల్లలు పెద్దలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ డి.రామచంద్రయ్య అన్నారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామచంద్రయ్య మాట్లాడారు. ముందుగా విద్యుత్ వినియోగదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామచంద్రయ్య మాట్లాడుతూ విద్యుత్తు తీగలున్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరేయొద్దని, సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగరేసే క్రమంలో మాంజా, దారం విద్యుత్ లైన్లకు చిక్కుకొని విదుత్ఘాతాలు జరుగుతుంటాయని, విద్యుత్ తీగలు,సెల్ టవర్లు ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగురవేయవద్దని, విద్యుత్ వైర్లకు పతంగులు చిక్కుకుంటే స్తంభాలపైకి ఎక్కి తీసే ప్రయత్నం చేయవద్దని, రోడ్డు వెంట పరుగులు తీస్తూ పతంగులు పట్టుకోవద్దని మనవి చేశారు. కుటుంబ పెద్దలు పిల్లల్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రమాదం జరిగినాక బాధపడటం కన్నా ప్రమాదం జరగకుండా జాగ్రత్త పడడం ముఖ్యమన్నారు.

గోదాదేవి రంగనాయక స్వామి వార్ల కళ్యాణం

నవతెలంగాణ-ములుగు



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగులోని మారుతీనగర్‌లో శ్రీ సీతారామాంజనేయస్వామి దేస్థానం (శ్రీక్షేత్రం)లో శనివారం అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం జరిగింది. శనివారం వేదపండితులు డాక్టర్ సముద్రాల శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు పొడిశెట్టి శేషాచార్యులు శ్రీ గోదాదేవి-రంగనాయక స్వామి కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ప్రతీ ఏడాది లోక కళ్యాణంలో భాగంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేందుకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్, కొత్తపల్లి బాబురావు, శంకేశి జగదీష్, పల్లవి, ఓదెల రమేష్, సరళ, కాపిడి సంపత్, తోట రాధ, సూర కమల,జెల్ల కావేరి, ముత్తయ్య, విజయ, రంజిత్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-రఘునాథపల్లి

స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రఘునాథ్‌పల్లి మండలం కోడూరు గ్రామంలో శనివారం ఒగ్గుబిర్ల కళాకారుల సంక్షేమం సంఘం జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఒగ్గుకళాకారుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మారు జోడు రాంబాబు, మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, లోనే శ్రావణ్, రంగు అంజయ్య, జోగు గట్టయ్య, సర్పంచ్ మడికంటి కరుణాకర్, గొరిగి భాస్కర్, గడ్డమీది కిరణ్ గౌడ్, ఎండి రంజాన్, వడ్లకొండ శివ ప్రసాద్, రంగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ముగ్గుల పోటీలు ఐద్వా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానా మాట్లాడారు. సమాజంలో ప్రజలు ఐకమత్యంతో కలిసి మెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, నేడు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఐద్వా పోరాడుతుందని, పోరాటాల ఫలితంగానే మహిళల హక్కులు కాపాడబడుతున్నయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుండబోయిన రోజా, రాపర్తి లక్ష్మి హాజరై పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో దిడ్డి ఉష, దిడ్డి రమ, గుర్రపు శృతి, నక్క అనూష, కొంతం జమున, దంతూరి అఖిల, నుస్రత్ తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవన మంజూరుపై హర్షం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

డివిజన్ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనం మంజూరిపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆపార్టీ నియోజకవర్గ లీగల్ సెల్ నాయకులు గద్దె అనిల్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ న్యాయ సహాయం, న్యాయ పరమైన సమస్యలను పరిష్కారం, న్యాయ సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ప్రత్యేక భవన ఏర్పాటుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, చాగల్ గ్రామ శాఖ అధ్యక్షులు చేపూరి కుమార్, నాయకులు బాస్కుల ఎల్లయ్య చేపూరి గిరి పాల్గొన్నారు.



గొప్ప మానవతావాది లయన్ జోన్స్

నవతెలంగాణ-జనగామ

విశ్వవ్యాప్తంగా అంధత్వ నివారణలో కృషి చేస్తూ ప్రజాదరణ పొందిన లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ గొప్ప మానవతావాది అని పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి అన్నారు. మెల్విన్ జోన్స్144 జయంతి సందర్భంగా శనివారం రోజున జనగామలో జరిగిన వేడుకలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా లయన్ బుస్సా సిద్దేశ్వర్ ఆతిథ్యంలో ఈ రోజు ఉదయం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మల్టిపుల్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ కన్న పరశురాములు మాట్లాడుతూ లయన్స్ సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ పేరుతో స్థాపించిన లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి బీభత్సాలు సంభవించినా తక్షణ సహాయం పది వేల డాలర్లు అందించడంతో పాటు అనేక పర్మినెంట్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బిక్షపతి, లయన్ నాయకులు వడిషర్ల ప్రవీణ్, అల్లాడి ప్రభాకర్ రావు, నాగబండి రవీందర్, గంగిషెట్టి ప్రమోద్ కుమార్, క్రిష్ణ జీవన్ బజాజ్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



డిసెంబర్ 31న తొర్రూరులో జరిగిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ చాటిన సీనియర్, జూనియర్ షూటింగ్ బాల్ క్రీడాకా రులు ఈనెల 14 వంకు విజయవాడలో జరిగే సౌత్‌జోన్ జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు సీనియర్స్ చిన్నపెండ్యాల జెడ్పీఎస్ఎస్ పీఈటీ వంశీక్రిష్ణ, మైనారిటీ పాఠశాల పీఈటీ మాలోత్ ఉష, జూనియర్స్ నుంచి చిన్నపెండ్యాలకు చెందిన దూడేల సంగీత, జనగామ మైనార్టీ కళాశాల మహేష్‌రెడ్డి ఎంపికయ్యారని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. వీరి ఎంపిక పట్ల షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ ఇనుగాల యుగేందర్ రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్, ఉపాధ్యక్షులు బొజ్జపల్లి సుభాష్, రజాక్, సుధాకర్ నాయక్, పీఈటీలు అభినందనలు తెలిపారు.

ఘనంగా బంగారు మైసమ్మ ప్రథమ వార్శికోత్సవం



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని వెంకట్య నాయక్ తండలో శనివారం శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఆలయ చైర్మన్ గ్రామ సర్పంచ్ గుగులోత్ సూర్య నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర్య నాయక్ మాట్లాడుతూ బంగారు మైసమ్మ తల్లి దేవాలయం నెలకొల్పి జనవరి 13న మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.భక్తులు అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని కానుకలు చెల్లించి, ఈ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.లోక్య నాయక్, శుక్ల నాయక్, వీరన్న నాయక్, అమ్రు నాయక్, భద్ర నాయక్, చంద్రు నాయక్, లింగా నాయక్, మంగు నాయక్, రామా నాయక్, మంగ్తి నాయక్ పాల్గొన్నారు.

క్రీడలు యువతకు ఎంతో అవసరం : ఎస్ఐ క్రాంతి కిరణ్



నవతెలంగాణ-నెల్లికుదురు

క్రీడలు యువతకు ఎంతో అవసరమని నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని రతిరాం తండా గ్రామానికి చెందిన నరేంద్రనాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్, కాబడ్డి, వాలీబాల్, ముగ్గుల పోటీ, క్యారం బోర్డు, చెస్ పోటీలను ఎంపీటీసీ గుగులోతు మదన్‌లాల్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్ శనివారం క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ యువత సంక్రాంతి పండుగ పురస్కరించుకొని క్రీడలను నిర్వహించడం సంతోషంగా ఉందని, ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, అనిల్, సాగర్, నరేష్, పవన్, సోమన్న, మాజీ ఎంపీటీసీ మస్తాన్, మాజీ ఉప సర్పంచ్ సెత్రం పాల్గొన్నారు.

ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

అసెంబ్లీ ఎన్నికల ధర్మ యుద్ధంలో ఉద్యోగులు న్యాయం వైపు నిలిచారని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. శనివారం విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (వేవా) నూతన సంవత్సర క్యాలెండర్లను డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నోజు విజయ్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొరివి సుధాకరాచారిలతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు.కష్టకాలంలో ఉద్యోగులు, సామాన్య ప్రజలు తనకు వెన్నంటి నిలిచారని న్యాయాన్ని గెలిపించారని తెలిపారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని వారి అభీష్టం మేరకే ప్రజాపాలన అందిస్తామని తెలిపారు. ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వానికి సహకారం సలహాలు అందించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో కలిసి రావాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు వెంకటాచారి, రాగి వీరభద్రాచరీ, మహేశ్వరం కృష్ణా రావు పోలోజు శ్రీనివాస్, బోగోజు సురేష్, అక్కెర శంకర్, సిరికొండ విక్రమ్ కుమార్, సమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాల కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణంలోని గుమ్మనూరులో ఉన్న వైద్య ఆరోగ్యశాఖ వ్యాధి నిరోధక టీకాల కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎ.అంబరీష తనిఖీ చేశారు. శనివారం వైద్య బృందంతో కలిసి కేంద్రాన్ని తనిఖీ చేసి మాట్లాడారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు అందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, ఇచ్చిన టీకాలు అన్ని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, గర్భిణీలను 12 వారాల్లోపు, నమోదు చేయాలన్నారు. అసంక్రమిత వ్యాధులైన బీపీ షుగర్, క్యాన్సర్‌పై 30 సంవత్సరాల సంవత్సరాల పైబడిన వారందరినీ స్క్రీనింగ్ చేయాలని, త్వరగా గుర్తించి మందులు ఇప్పించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఫైళ్లను క్రమ పద్ధతిలో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కృష్ణఅర్జున రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ పడ్డబోయిన శ్రీనివాస్, సబ్ సెంటర్ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గొల్ల కురుమలు ఐక్యంగా ఉద్యమించండి

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్

నవతెలంగాణ-మహబూబాబాద్

గొల్ల కురుమల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ పిలుపు నిచ్చారు. శనివారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో సంఘం జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే సంఘం జీఎంపీఎస్ అని, జీఎంపీఎస్ పోరాటాల ఫలితంగా జిల్లాలో అనేక సమస్యలు పరిష్కరించామని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా గొల్ల కురుమల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని వారు పిలుపు నిచ్చారు. అదేవిధంగా గ్రామాల్లో విద్య,ఆర్థిక, రాజకీయ రంగాల్లో గొల్ల కురుమలు వెనుకబడి ఉన్నారని, ఇంకా చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో డీడీలు కట్టిన గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేయకుండా మొండి చేయి చూపారని, డిడీలు కట్టి అనేకమంది గొల్ల కురుమలు గొర్రెల పంపిణీ కోసం కొన్ని నెలలుగా ఎదురుచూస్తున్నారని, ఈ ప్రభుత్వం గొర్రెలు పంపిణీ చేస్తుందో..? లేదో..? ఒక స్పష్టత ప్రభుత్వం ఇవ్వకపోవడంతో గొల్ల కురుమలు ఆందోళన చెందుతున్నారని వారు గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ కౌన్సిలర్ గోగుల అనురాధ రాజుయాదవ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ యాదవ్, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లయ్య, జిల్లా నాయకులు గంద్రకోటి కుమార్, పరిసబోయిన మహేష్, ఎడ్ల శ్రీనివాస్, ఆమడగాని రఘు, దేవన బోయిన మల్లేష్ సోమనబోయిన లింగయ్య, నాదరబోయిన యాకయ్య రేఖ నవీన్, శ్రీనివాస్, వెంకట్ యాదవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.



రంగవల్లులు సంక్రాంతికి సాంప్రదాయానికి ప్రతీక

- ఐద్వా జిల్లా అధ్యక్షులు ఇర్రి అహల్య

నవతెలంగాణ-జనగామ

రంగవల్లులు సంక్రాంతి పండుగ సంస్కృతి సాంప్రదాయానికి ప్రాతిక అని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి అహల్య అన్నారు. 5వ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో ఐదవ వార్డు ఏసి రెడ్డినగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అహల్య మాట్లాడారు. సంక్రాంతి పండగ అంటేనే రంగవల్లులకు ప్రత్యేకమైన పండగని, పండగ రైతులకు పంటలన్నీ చేతికి వచ్చి ప్రజల చేతుల్లో డబ్బులు వస్తాయని ప్రజలందరూ సంతోషంగా ఈ పండగని జరుపుకుంటారన్నారు.ముగ్గుల పోటీలు నిర్వహించడం వల్ల మహిళల్లో ఉన్న నైపుణ్యంతో పాటు పోటీతత్వం పెరుగుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని ఆటల పోటీల్లో కులమతాలకు అతీతంగా ఆడతారని దీనివల్ల ఐక్యత పెరుగుతోందన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాకు కనకారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జోగు ప్రకాష్, ఐద్వా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని, ఉపాధ్యక్షురాలు పందిళ్ళ కళ్యాణి,బూడిద అంజమ్మ పాల్గొన్నారు.

వ్యక్తిత్వాన్ని మేల్కొల్పేలా కవిత్వం

- ప్రజా కవి జయరాజు

నవతెలంగాణ-జనగామ

ప్రస్తుత సమాజంలో వ్యక్తిత్వాన్ని మేల్కొల్పేలా యువ కవి నక్క సురేష్ రాసిన కవిత్వం ఉందని ప్రజా కవి జయరాజు అన్నారు. శనివారం జనగామ పట్టణంలో కవి గాయకుడు సాంబరాజు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జనగామ ప్రాంత వాసి నక్క సురేష్ రాసిన జ్ఞాన సంపుటి కవితా సంపుటిని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరసం వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోడం కుమారస్వామి జ్ఞానపుష్పం కవితా సంపుటిపై సమీక్ష చేశారు. ప్రజాకవి జయరాజు మాట్లాడుతూ కవి ప్రజల యొక్క మనోభావాలను వెలికి తీసి వారి జీవితాలకు ప్రస్ఫుటములుగా చూపిస్తారన్నారు. ఒక దశలో ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వాలను నిలదీసేలా ఉంటాయన్నారు. ప్రజల గొంతుకల నిలిచి వారికి తోడుగా ఉంటాయన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ కవి నిరంతర పరిశోధకుడని, ప్రజా సమస్యలను వెలుగు వచ్చేలా కవితా సంపుటి కొనసాగించాలన్నారు.ఈకార్యక్రమంలో కవి డాక్టర్ లింగంపల్లి రామచంద్రం, కేంద్ర సాహిత్య యువపురిష్కార అవార్డు గ్రహీత పసునూరి రవీందర్, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ కల్లన్ బిక్షపతి, రెడ్డి రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో... కాంగ్రెస్ సత్తా చూపించాలి

- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

రాబోవు పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ సత్తా చూపించాలని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ముందుకు సాగాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పల కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందించే విధంగా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలు 10 సంవత్సరాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వాటిని అధిగమించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కార్యకర్తలను ఆదుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి ప్రాధాన్యత ఇస్తామని తేల్చి చెప్పారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను మండల పార్టీ సిఫారసు ద్వారానే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అంతకు ముందు మండలంలోని చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుస్కూరి వెంగళరావు, రాఘవపురం గ్రామానికి చెందిన భరత్ చందర్‌లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతుల కుటుంబాలను ఝాన్సీరెడ్డి పరామర్శించి ఓదార్చారు.బత్తుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీఆదుకొని అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల కాంగ్రెస్ మండలాధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్, నాయకులు నిరంజన్ రెడ్డి, మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి పట్టణాధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాదాసు హరీష్ గౌడ్, పాలకుర్తి ఆలయ మాజీ డైరెక్టర్ లోనే శ్రీనివాస్, భూమ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రజకుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

తెలంగాణ రజక వృత్తిదారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం పాలకుర్తిలో తెలంగాణ రైతంగ సాధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రజకులను విస్మరించిందని, బీసీ బంధుతో మోసం చేసిందని, అందుకే తగిన గుణపాఠం ఎదురైందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, పోగు శ్రీనివాస్, తొర్రూరు సొసైటీ మాజీ చైర్మన్ కూస భాస్కర్, మాజీ సర్పంచు భూమా రంగయ్య, పాలకుర్తి రజక మండలాధ్యక్షులు చిట్యాల సమ్మయ్య, చక్రాల రఘు, డాక్టర్ లొంక మల్లేష్, చిట్యాల వెంకన్న, జలగం కుమార్, పెనుగొండ రమేష్, గాదపాక భాస్కర్, సోమ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ నేత పెద్దబోయిన వీరబాబు



నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా పాఠశాలలు నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్ద బోయిన వీరబాబు అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూళ్లలో సర్వే నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పండుగ సెలవుల్లో కూడా మా విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారని వారు కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు. కొన్ని పాఠశాలలను బందు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు జనవరి 12 నుండి జనవరి 18 వరకు విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించిన సందర్భంగా ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా విద్యాసంస్థలు నడుపుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ సాంప్రదాయాన్ని విద్యార్థులు జరుపుకోకుండా ప్రైవేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రైవేటు కళాశాలలో కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు.ప్రైవేట్ కళాశాలపైకూడా ప్రభుత్వ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు స్పందించి ఆయా పాఠశాలలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శివ, ప్రణయ్, వేణు, సాదిక్, పృధ్వి, లక్కీ, రాఖీ, సుధీర్, సాయి, మణికంఠ, అభినయ్, ప్రణయ్, సిద్ధు, సాయి, రమేష్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



15న ఐద్వా, డీవైఎఫ్ఐ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-గార్ల

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నెల 15న ఉదయం మండల కేంద్రంలోని ఆర్‌టిసి బస్సుస్టేషన్ కూడలీలో ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు ఐద్వా మండల కార్యదర్శి అలవాల సత్యవతి పేర్కొన్నారు. స్దానిక మంగపతిరావు భవనంలో శనివారం జరిగిన ఐద్వా ముఖ్య కార్యకర్తల సమావేశంలో సత్యవతి మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో క్షణం తీరిక లేని కాలంలో, కంప్యూటర్‌లు, స్మార్ట్ ఫోన్‌ల యుగంలో పండుగ సాంప్రదాయాలు రానురాను ఆదరణ తగ్గుతుందన్నారు. ఆడపడుచులకు శాతబ్దాల కాలంగా వస్తున్న ఆచార సాంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఐద్వా, డివైఎఫ్ఐ సంఘాలు ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలను నిర్వహిస్తుందన్నారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలు, యువతులకు ప్రథమ, ద్వీతీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని పోటీలో పాల్గొనే మహిళలు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకుని సమయపాలన పాటించి పోటీలకు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఐద్వా, డివైఎఫ్ఐ నాయకులు తాళ్లపల్లి రమా, కందునూరి సుజాత, తెలగర్ల నాగమణి, అలవాల వేద, బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులలోపే రెండు కోట్ల 50 లక్షల సీసీ రోడ్లు

- పైడాకుల అశోక్ ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు



నవతెలంగాణ-గోవిందరావుపేట

సీతక్క మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన నెలరోజుల లోపే నియోజకవర్గంలో రెండు కోట్ల 50 లక్షల సీసీ రోడ్ల మంజూరు ఇవ్వడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. శనివారం మండలంలోని చల్వాయి గ్రామంలోని సీసీ రోడ్డు పనులను ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ సీతక్క పంచాయితీ రాజ్ మంత్రి అయిన నెలలోపే జిల్లాకు 2 కోట్ల 50 లక్షల రూపాయల సీసీ రోడ్లు తీసుకువచ్చిందని, ములుగు జిల్లాను అభివృద్ధి చేయాలంటే అది సీతక్కతో మాత్రమే సాధ్యమన్నారు.మేడారం జాతరకు 75 కోట్లు తీసుకువచ్చి జాతర సమయంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తుందని, ములుగు జిల్లాకు సీతక్క లాంటి నాయకురాలు ఉండడం ఎంతో అదృష్టమన్నారు.అనంతరం సొంత గ్రామం అయిన చల్వాయి గ్రామానికి అన్ని రోడ్లు, డ్రైనేజీలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. చల్వాయి గ్రామస్థులు జిల్లా అధ్యక్షులు అశోక్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి-నరేందర్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి-అనిల్ యాదవ్, ఉపసర్పంచ్ తేళ్ల హరిప్రసాద్, వేల్పుగొండ పూర్ణ, దేవరపల్లి మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, గ్రామాధ్యక్షులు వెల్పుగొండ ప్రకాష్, పొన్నం సాయి, జక్కి ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

స్నేహభావాన్ని క్రీడలు పెంపొందిస్తాయని, క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో యువ చైతన్య యూత్ క్లబ్ పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీల్లో శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని క్రీడాకారులతో కబడ్డీ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ జిల్లా స్థాయి దశాబ్ది కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్న యువ చైతన్య యూత్ అధ్యక్షులు ఎడవెల్లి సోమేశ్వర్‌తో పాటు కార్యవర్గాన్ని అభినందించారు. స్నేహపూర్వక వాతావరణంలో క్రీడోత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. యువ చైతన్య యూత్ క్లబ్ కు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు. యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లికి మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల మల్లికార్జున్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, జెడ్పీటీసి పుస్కూరి శ్రీనివాసరావు, దేవగిరి రామన్న, మాచర్ల ఎల్లయ్య, పాలకుర్తి సొసైటీ చైర్మన్ అశోక్ రెడ్డి, ఐలమ్మ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

ఐక్యతకు నిదర్శనం కురుమలు : ఎమ్మెల్యే శ్రీహరి

నవతెలంగాణ-లింగాలఘనపురం

కురుమ కులస్తులు ఐక్యతకు మారుపేరు నిదర్శనం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కురుమ మండలాధ్యక్షుడు బండ చంద్రమౌళి అధ్యక్షత సమావేశం జరిగింది. ఎమ్మెల్యే శ్రీవారి మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మాధవి కుమార్, బిక్షపతి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధులు, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, పిఎస్ఎ చైర్మన్ శ్రీశైలం, నాయకులు యాదగిరి, సాయి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చీమల కొమురయ్య కుమారుడు కొడుకు చీమల రాము గతవారం మరణించగా శనివారం కొమురయ్య కుటుంబాన్ని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ అన్నీ విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, బిసిసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, సీతారాం పురం గ్రామ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రతన్ జీ, నాయకుడు జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మండలంలోని పాకాల గ్రామానికి చెందిన దోనాల శ్రీనివాస్ రెడ్డి మృతి చెందగా శనివారం కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి సురేష్ నాయక్, పాలకుర్తి నియోజక వర్గం యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, ప్రతాప్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ బావి మోటార్ చోరీ

నవతెలంగాణ-గార్ల

మండలంలోని మద్దివంచ గ్రామానికి చెందిన చిర్ర కృష్ణయ్య అనే రైతు తన వ్యవసాయ బావికి అమర్చిన మోటార్ చోరీకి గురైందని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ఎస్.జీనత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ పక్కన తన వ్యవసాయ భూమిలో ఉన్న ఇంజన్ ఆయిల్ మోటార్‌ను ఈ నెల 8న రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని, చోరీకి గురైన మోటార్ విలువ సుమారుగా 20 వేల రూపాయలు ఉంటుందని, కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.



మేడారంలో భక్తుల సందడి

నవతెలంగాణ-తాడ్వాయి

వనదేవతల దర్శనానికి భక్తులు భారీగాతరలిరావడంతో మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.సెలవు దినాలు కావడంతో శనివారం భక్తులు వేలాదిగా దూరప్రాంతాల నుండి భక్తులు తల్లుల దర్శనానికి పిల్లా పాపలతో తరలివచ్చారు. తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్గఢ్, మహారాష్ట్రా నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తల్లుల గద్దెలకు చేరుకొని పూలు,కుంకుమ, బంగారం, కొత్త బట్టలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారులు, ఆలయ పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు. వేలాది మంది భక్తుల రాకతో ఆదివారం నాడు మేడారం పరిసరాలు భక్తులతో జనసంద్రంగా మారాయి.

అంతర్జాతీయఅంపైర్‌గా కొమ్ము రాజేందర్



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఈ నెల 16 నుండి 21 వరకు దేశ రాజధాని ఢిల్లీలో జరిగే 'యోనెక్స్ సన్రైజ్ ఇండియా ఓపెన్ వరల్డ్ టూర్' అంపైర్‌గా మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేందర్ ఎన్నికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎస్.రమేష్ కుమార్, డాక్టర్ పి.రమేష్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ అంపైరగా గతంలో రాజేందర్ రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్ షిప్ బ్యాడ్మింటన్ ఏషియా, ఏషియాన్ గేమ్స్, పిబిఎల్ టాటా ఓపెన్ ఇంటర్ నేషనల్, ఎన్నోషిస్ ఇంటర్నేషనల్, థామస్ ఉబెర్ కప్, ఖేలో ఇండియా గేమ్స్, జాతీయ క్రీడలకు, అలాగే ఈ సంవత్సరం ఆగస్టులో ప్యారిస్‌లో జరగబోయే ఒలంపిక్స్‌కు కూడా అంపైర్‌గా ఎంపికయ్యాడని తెలిపారు. ఎన్నికైన రాజేందరను అసోసియేషన్ బాధ్యులు డి.నాగకిషన్, జె.మెహన్రావు, శశికుమార్, కిషోర్, భాస్కర్, ప్రసాద్, జె.శ్యాం ప్రసాద్, హన్మంతరావు, ప్రజా ప్రతినిధులు తదితరులు అభినందించారు.

చిన్నతూండ్లకు బస్సు నడపాలని డీఎంకు వినతి

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని చిన్నతూండ్ల నుంచి పెద్దతూండ్ల మీదుగా మంథనికి ఆర్టీసీ బస్సు నడపాలని మంథని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు శనివారం సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, పులిగంటి రాములు వినపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు గతంలో మల్లారం నుంచి చిన్నతూండ్ల, పెద్దతూండ్ల, తాడిచెర్ల మీదుగా మంథనికి బస్సులు నడిసేవ న్నారు. చిన్నతూండ్ల నుంచి పెద్దతూండ్లకు వేళ్ళ ర హదారికి ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడంతో బస్సును నిలిపివేశారని తెలిపారు. ఈ క్రమంలో జేసిబి పెట్టి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను నరికించామని బస్సును నడపాలని విజ్ఞప్తి చేశారు.బస్సు నడవకపోవడంతో గ్రామస్తులకు,విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా బస్సును నడిపించాలని కోరారు.

కోటగుళ్ళలో సిఐ దంపతుల పూజలు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం భూపాలపల్లి సిఐ రామ్ నరసింహారెడ్డి, అలేఖ్య దంపతులు స్వా మి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చ కులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వా నించి శ్రీభవాని సహిత గణపేశ్వరునికి అర్చన నిర్వహించారు. అనంతరం సీఐ దంపతులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ దంపతులు గోశాల గోమాతలకు పూజలు నిర్వహించారు.

ఆదర్శవంతమైన జిల్లాగా రూపొందించాలి

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



నవ తెలంగాణ-మల్హర్ రావు

ప్రభుత్వ అధికారులు జిల్లా అభివృద్ధికి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రణాళికబద్ధంగా లక్ష్యాలు సాధించి మంచి పేరు సాధించి ఆదర్శవంతమైన జిల్లాగా రూపొందిం చాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.శనివారం మంథనిలోని తన క్యాంప్ కార్యా లయంలో మంత్రి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా, డివిజన్ అధికారులతో సమీక్షించారు. ముందుగా జిల్లా కలె క్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో అభివద్ధి లక్ష్యా లు, సాధించిన ప్రగతి వివరాలను వివరించారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేయడం జరిగిందని 2లక్షల 40 వేల 225 దరఖాస్తులు వచ్చాయని, 99.68 శాతం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసుకు న్నామని, ఈ రోజు మొత్తం ప్రక్రియ పూర్తి చేసుకుంటామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలో విజయవం తంగా నడుస్తున్నదని తెలిపారు. తమ ఆదేశాల ప్రకారం జి ల్లాలో అభివద్ధి లక్ష్యాలు సాధనకు కషి చేస్తున్నామని తెలిపా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు ప్రభుత్వ శాఖల వారీగా వివరాలను అడిగి తెలుసుకుని శాఖల వారిగా సమీక్షిస్తూ సాధించవలసిన ప్రగతిపై సూచనలు, సలహాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు.రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో జిల్లాలో చేయబోయే అభివద్ధి కార్యక్రమాలలో అధికారులు అందరూ సహకరించి, సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

జిల్లాకు సంబంధించిన ప్రతి సమస్య పరిష్కారం అ య్యే దిశగా పని చేయాలని, గతంలో నేను మంత్రిగా ఉన్న ప్పుడు నా పని తీరులో రాజీ లేకుండా సమర్థవంతంగా పని చేయడం జరిగిందని, ప్రజలు పదే పదే కార్యాలయాల చు ట్టూ తిరుగుతున్నారని, కార్యాలయాల చుట్టూ తిప్పించుకునే విధానం మారాలని, త్వరలో సిటిజన్ చార్ట్ తీసుకొస్తున్నా మని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఆర్టీసి బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవం తంగా నడుస్తున్నదని, ఆక్యుపెన్సి రేట్ దాదాపు 80 శాతం నుండి 90శాతంకు పైగా చేరుకున్నదని,మహిళలు సంతో షంగా ప్రయాణం చేస్తున్నారని, ఇప్పటివరకు మంథని డిపో పరిధిలో 2,12,773 మంది మహిళలు, గోదావరిఖని డిపో పరిధిలో 5,67,909 మహిళలు జీరో టికెట్టు తో ప్రయాణం సాగించారని, మంథని పరిధిలో 88 శాతం, గోదావరిఖని డిపో పరిధిలో 90 శాతం అక్యుపెన్సి రేటు చేరిందని తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఎంత మంది ప్రయాణం చేస్తారు, ఎన్ని బస్సులు ఆదనంగా కా వాల్సి ఉంటుంది అనే విషయం తెలియజేయాలని, మహాల క్ష్మి పథకం అమలు తీరును అధికారులు తనిఖీ చేసి పరిశీ లించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని లోటుపాట్లను సవరించే విధంగా సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ లో 10 లక్షల సదుపాయాన్ని అమలు చేసినప్పటి నుండి జిల్లాలో ఇప్పటివరకు 1081



మంది సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.మంథని, పెద్దపల్లి, గోదావరిఖని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించి యంత్రాంగం పని తీరు మారి సమర్థవం తంగా అభివృద్ధి చేసేలా కట్టుదిట్టమైన ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలు మోడల్ మున్సిపాలి టీలు గా, కార్పొరేషన్ మోడల్ మునిసిపల్ కార్పొరేషన్ గా మారేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక పనులను, పెండింగ్లో ఉన్న పనులను ఏవిధంగా పూర్తి చేద్దాం అనే ఆలోచన ఉండాలని, మార్చి లోపల ఎన్ని కంప్లీట్ చేసుకోవచ్చు నివేదిక తయారు చేయాలని, మార్చిలోపల పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్‌బి, క్యారీ ఓవర్ ఫండ్స్ పనులను పూర్తి చేయాలని అన్నారు. మన ఊరుమనబడిలో ఇప్పటివరకు ఎన్ని పనులు పూర్తి చేసాం, ఇంకా ఎన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయి, ఏ ఎ పనులు చేయాల్సి ఉన్నది నివేదిక తయారు చేయాలని, విద్యాపరంగా జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దా లని తెలిపారు. శాఖా పరంగా చేపట్టే కార్యక్రమాలలో కొన్ని శాఖల్లో ఇంప్రూవ్మెంట్ ఉండాలని, పనితీరులో మార్పు రావాలని సూచించారు. జిల్లాలోని ఆస్పత్రుల ద్వారా మెరు గైన వైద్య సేవలు అందేలా మార్పు తీసుకొని రావాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా కలెక్టర్ తో సమీక్షిస్తానని శాఖల వారీగా ఇంప్రూవ్మెంట్ కనబడాలని సూచించారు. ప్రజా సంక్షేమం, ప్రజా శ్రేయస్సు కోసం సమర్థవంతంగా పని చేయాలని, అన్ని విభాగాలలో మార్పు కనబడాలి అని, జిల్లాలో గతంలో అల్లకల్లోలం సష్టించారని, ప్రజలు స్వే చ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా పోలీసులు సహకరించాలని సి.పి. రెమా రాజేశ్వరికి తెలిపారు.ఖరీఫ్ 2023-24 వరి ధాన్యం సేకరణ కొరకు జిల్లాలో 307 ధా న్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు ఒక లక్షా 88 వేల 918 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, దీని విలువ 415.77 కోట్లు కాగా, 88 శాతం డబ్బులు 365.53 కోట్ల రూపాయలను రైతులకు చెల్లిం చడం జరిగిందని మార్కెటింగ్ అధికారి మంత్రికి తెలుపగా, ఈసారి ధాన్యం సేకరణలో తరుగు, తేమ పేరిట ఒక్క రైతు నుండి కూడా గింజ తగ్గింపు తీయలేదని, తీసుకున్న ధాన్యా నికి పూర్తి చెల్లింపులు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభు త్వం రావడంతో మార్పు సాధ్యమైందని ప్రతి రైతు సంతో షంగా ఉన్నారని మంత్రి తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల సాగును ప్రోత్సహించాలని, రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, పశు సంవర్ధక శాఖ, డిఆర్‌డిఓ శాఖ పనితీరును పరిశీలిస్తూ ఈ.జి.ఎస్, ఆసరా పెన్షన్ లు, సెర్ప్ యాక్టివిటీస్ పెరగాలని చిన్నతర హాపరిశ్రమల ఏర్పాటుకు, స్వయం ఉపాధికి ప్రోత్సహిం చా లని, వైకుంఠధామాలలో, సెగ్రిగేషన్ షెడ్డుల్లో పూర్తి సౌక ర్యాలు కల్పించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మా ణం పూర్తి చేయాలని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు పై చర్య తీ సుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించడం జరిగిందని, మె ప్మా ద్వారా అర్బన్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు తగిన విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి సమర్పించాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. టూరిజం అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి టూరిజం ప్రాంతాలుగా అభివద్ధి చేయాలని సూచించారు.అందరం కలిసికట్టుగా పనిచేసే జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా మార్పు చేయాలని, ప్రణాళికలు రూపొందించుకొని పని చేద్దామని, ప్రభుత్వ పరంగా ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలలో ముందుండాలని తెలిపారు.

ఈ సమావేశంలో అతను కలెక్టర్ జే.అరుణ శ్రీ,, జెడ్పీ సిఈఓ. శ్రీనివాస్, డిఆర్‌డిఓ శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికా రి డి.మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ రమా కాంత్, డిపిఓ చంద్రమౌళి, డీఎస్ఓ ఏ. ప్రేమ్‌కుమార్, డి.ఎ. సివిల్ సప్లై శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి ఈ. ఈ., డి.పి.ఆర్.ఈ., తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీలో అక్రమాలు సహించం : దుద్దిళ్ల



నవతెలంగాణ-మల్హర్ రావు

కల్యాణ లక్ష్మీ పథకం మంజూరులో లబ్ధిదారుల నుంచి లంచాల పేరిట అధికారులు,దళారులు గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన ట్లుగా తెలిస్తే సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. మంథని క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు పంపిణీ చేశారు. మంథని మండలంలో (17),కమాన్ పూర్ మండలంలో 4), రామగిరి మండలంలో (2),పాలకుర్తిలో (07) కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారు లకు అందజేశారు. అనంతరం మంథనిలోని గంగాపురిలో ఎస్ఆర్ నూతన సినిమా థియేటర్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక దందాను అరికట్టాలి

నవతెలంగాణ-చిట్యాల



మండల వ్యాప్తంగా అర్ధరాత్రులు కొనసాగు తున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఎ మ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు అ న్నారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక వి లేకరులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో చలివాగు పరివాహక ప్రాంతాల నుం డి అర్ధరాత్రిలు అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణా చేసే యజమానులు అధికారులను గుప్పిట్లో పె ట్టుకుని తమ ఇష్టారాజ్యంగా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని పేర్కొ న్నారు. అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు. చలి వాగు ప్రాంతం నుండి ఇసుక తోడేయడంతో నీటి ప్రవాహం ఇంకిపోయి భూగర్భ జలాలు అడుగంటి రైతుల పంట పొలాలకు నీరు లేకుండా యాసంగిలో ఎండి పోయే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక ర వాణా కు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ప్రాంత ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే రానున్న రోజుల్లో ఇసుక దొరికే పరిస్థితి లేకుండా పో తుందన్నారు. ఇలాంటి అనుమతులు లేకుండా ఈ ప్రాంత ఇసుకను అక్రమంగా దూర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటారని పే ర్కొ న్నారు. ఇసుక కావాల్సిన యజమానులకు తాసిల్దార్ కార్యాలయం ద్వారా టోకెన్ సిస్టం ఏర్పాటు చేసి పగలు ఇసుక రవాణా నడిపిస్తే అక్రమ ఇసుక అరికట్టవచ్చని తెలిపారు. అక్రమఇసుక రవాణా దారు లపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

నేడు పట్టాభిరామాలయంలో గోదా కళ్యాణం

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ప్రసి ద్ధిగాంచిన పట్టాభి సీతా రామ చంద్రస్వామి దేవాలయంలో ఆది వారం ఉదయం 10 గంటలకు గోదాదేవి కళ్యాణం నిర్వహించ డం జరుగుతుందని ఆలయ క మిటీ చైర్మన్ తాళ్ల పల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు. గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని ఆల య ప్రధాన అర్చకులు గోవర్ధన దూర్వాసాచార్యులు గోవర్ధన శ్రీనివాస చార్యులు నిర్వహించనున్నారు. ప్రతి యేడు నిర్వహించే కళ్యాణ మహో త్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి గోదాదేవి కరుణ కటాక్షాల ను పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

ఇంటింటికి తలంబ్రాలు పంపిణీ



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరంలో వికాసతరంగిణి శ్రీ వేకటేశ్వరశరణగత దీక్ష భక్తుల ఆధ్వర్యంలోశనివారం ఆయోధ్య నుండి వచ్చిన అక్షింతలను అన్ని గ్రహాలకు అందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో గ్రామభక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు గ్రామ మంతఒక పండగ వాతావరణం లా ఉత్సాహంతో నత్యాలతో.కోలాటాలతో వీదీ వీదులలో శ్రీ రామనామం మారు మ్రోగేల సందడి తో తిరుగుతూ అం దరితో జై శ్రీరామ్ అనిపిస్తూ అక్షింతలను పంచారు. ఈకార్యక్రమంలో గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చే శారు. మండలంలోనికుదురుపల్లి గ్రామంలోశనివారం సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్యడాక్టర్ అశోక్ గ్రామస్తుల ఆధ్వర్యంలో అయోధ్య తలం బ్రాలు ఇంటి ఇంటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అందరూ భక్తి శ్రద్ధలతో పొద్దునే ఇల్లు కడుక్కొని శ్రీ రాముని త లంబ్రాలు స్వీకరించగలరని కోరారు.

వైద్యానికి దాతల చేయూత కోసం ఎదురుచూపు

నవతెలంగాణ-మహాదేవపూర్

వైద్యచికిత్సకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఓ నిరుపేద కుటుంబం చేయూతనందించాలని దాతలకు విజ్ఞప్తి చేస్తుం ది. మండలంలోని కాళేశ్వరం గ్రామానికి చెందిన పట్టి హరీష్ దాడిలో గాయపడి తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్సపొం దుతున్నాడు. మందులు, ఖర్చులకు డబ్బులు లేక వైద్యం అందుకోలేక పోతున్నామని దాతలు సహకరించి తోచిన సహాయం అందించాలని అభ్యర్థించారు. దాతలు ఫోన్‌పే, గూగుల్ పే దాసరి రంజీత్ సెల్ నంబర్ 7997400496 చేయాలని కోరారు.



క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి : ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-చిట్యాల

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహభావాన్ని పెం పొందిస్తాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని జడలు పేట గ్రా మంలో మిన్నపురం మహేష్ స్మారక జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రి కెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పా ల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మహేష్ జ్ఞాపకార్థంగా క్రీడలు నిర్వహించడం పట్ల కుటుంబ సభ్యులను అభినందిం చారు. మహేష్ మన మధ్య లేకపోయినప్పటికీ అతని జ్ఞాపకార్థంగా నిర్వహించే క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. క్రీడాకారులు ఆట నైపుణ్యాన్ని పెంపొందించుకొని రాణించాలని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం నైపుణ్యతగల క్రీడాకారు ల ను ప్రోత్సహిస్తుందని వారికి మంచి భవిష్యత్తు ఉం టుందన్నారు. క్రీడాకారులు ఎంతో సమన్వయంతో స్నేహభావంతో ఆటలు నిర్వహించాలని సూచించా



రు. ఈ క్రీడల్లో మొదటి నగతు బహుమతి 20 వేల 16, రెండవ బహుమతి 10వేల 16 ఇవ్వనున్నట్లు ఈ క్రికెట్ పోటీల్లో జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కుటుం బ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జడలు పేట గ్రామ సర్పం చ్ కామెడీ రత్నాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకు లు మూలశంకర్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు మహేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



నవతెలంగాణ-మహాదేవపూర్

పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రామగిరి మండలంలో పర్యటించి కల్వచర్ల గ్రామంలో 20 లక్షల అంచనా విలువతో నిర్మించిన పల్లె దవాఖానాను ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుపల్లె దవాఖానాలో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్, డిస్పెన్సరీ, వెయిటింగ్ హాల్, ల్యాబ్ ఏరియా, యోగా, డ్రెస్సింగ్ రూమ్ లను పరిశీలించి, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించనున్న వైద్య సేవలు, ఔషధ వివరాలను, గర్భిణులకు అందించు వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వైద్యాధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు, సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటు లో ఉండి, పల్లె దవాఖానలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించాలని, వారితో మమేకమై ప్రభుత్వపరంగా అందిస్తున్న వైద్య సేవలపై భరోసా కల్పించాలని, గ్రామ పరిధిలో ఉన్న గర్భిణీలు అనీమియాతో బాధపడకుండా ఐరన్ టాబ్లెట్లు విధిగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, తహసిల్దార్ రామ్ చందర్ రావు, ఎంపిపి అరెల్లి దేవక్క , సంభందిత అధికారులు, పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ



నవతెలంగాణ-మహాముత్తారం

క్రీడాలు మానసిక ఉల్లాసానికి ఉత్సాహానికి ఎంతో దోహదపడతాయని టీచర్ గూగు లోత్ రఘురాం నాయక్అన్నారు. శనివారం మహాముత్తారం మండలం లోని పెగడపల్లి గ్రామనికి చెందిన గూగులోతు వెంకట్రాం నాయక్ ప్రభుత్వ ఉద్యోగి గత సంవత్సరం అనారోగ్యంతో మతి చెందగా అతని జ్ఞాపకార్థం క్రీడాకారులకు టీ షర్ట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ.. చనిపోయిన మా అన్న జ్ఞాపకార్థం అతనికి క్రీడలు అంటే ఎంతో మక్కువ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రీడాకారులు క్రీడల్లో మంచి ఆటను కనబరిచి అత్యున్నత స్థాయికి చేరాలని ఆయన అన్నారు.

మా చైర్‌పర్సన్ అభ్యర్థి బానోతు అనిత

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపల్ చైర్పర్సన్ గా బానోతు అనుతకే అవకాశం కల్పిస్తున్నామని వర్ధన్నపేట మున్సిపల్ అసమతి కౌన్సిలర్లు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ అరుణ, వైస్ చైర్మన్ కోమండ్ల ఎలేందర్ రెడ్డి లపై కలెక్టర్, ఆర్డిఓ లకు ఈనెల 11న అవిశ్వాస తీర్మానం అందజేసిన విషయం విధితమే. హైదరాబాదు ప్రత్యేక క్యాంపుకు వెళ్లిన అసమతి కౌన్సిలర్లు మా చైర్పర్సన్ అభ్యర్థి వర్ధ న్నపేట ఐదవ డివిజన్ కౌన్సిలర్ భానోతు అనితశ్రీను నే అని పేర్కొన్నారు. సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత మున్సిపల్ పర్సన్ అరుణ, వైస్ చైర్మన్ ఎలేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఏకపక్షంగా వ్యవహరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్ప డుతూ ప్రజాధనాన్ని కొల్లగొట్టారని విమర్శించారు. పలుమార్లు ఉన్నతాధికారులకు ఫి ర్యాదు చేయడంతో పాటు పత్రికముఖంగా అవినీతిపై విచారణ జరిపించాలని కోరిన ప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు ఏకమై నప్పటికీ వాళ్ల అవినీతిని అడుకోలేకపోయామని ఆవేదన చెందారు. అవిశ్వాసం ప్రకటించ దామంటే మూడు సంవత్సరాల తర్వాతనే అవకాశం ఉంటదని అధికారులు తెలుపడంతో ఇంతకాలం ఎదురు చూశామన్నారు.

ఇప్పటికైనా వారి అవినీతి అడ్డుకునేందుకు చైర్పర్సన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానం ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, కొండేటి అనిత సత్యం, బానోత్ అనిత, పాలకుర్తి సుజాత సారంగపా ణి, కోదాటి పద్మా, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, పూజారి సుజాత, తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కరించాలని జీఎంకు వినతి

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



సింగరేణి రిటైర్డ్ కార్మిక సమస్యలు పరిష్కారం కోరుతూ శనివారం భూపాల పల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్ళారి శ్రీనివాసరావుకు ఆ సంఘం అధ్యక్షులు గుండేటి సమ్మయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. జాతీయ కార్మిక సంఘాలైన సిఐటియు, ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, బిఎంఎస్ తదితర కార్మిక సంఘాలకు వారి సహకారం కోరుతూ వినతి పత్రాలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రిటైర్డ్ కార్మికుల పెన్షన్ 25శాతం నుండి 50శాతం పెంచాలని, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేసి బేసిక్ లో 50శాతం పెంచాలని, యాజమాన్యం ఇచ్చిన హెల్త్ కార్డు పరిమి తిని 88 లక్షల 25 లక్షలకు పెంచాలని, సింగరేణి ఆసుపత్రిలో వైద్యం హెల్త్ కార్డు నుండి డబ్బులు రికవరీ చేయకుండా ఉచితంగా చేయాలని, ప్ర తి రిటైర్మెంట్ కార్మికుడికి తెల్ల రేషన్ కార్డ్, 200 గజాల ఇంటి స్థలం, కార్మికులకు కార్యకలాపాల నిమిత్తం 1000 చదరపు గజాల స్థలాన్ని కేటా యించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గీట్ల రాజిరె డ్డి, ఎం.సమ్మిరెడ్డి, కే.సాంబయ్య ,రంగయ్య, సముద్రారెడ్డి, రాజయ్య, కొమురయ్య, రామస్వామి ,భీమయ్య, సర్వేశ్వం తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పలిమెల

సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతు కషి చేయాలని పలిమెల ఏఎస్ఐ మధున నాగయ్య పిలుపునిచ్చారు.శనివారం పలిమెల పోలీస్ స్టేషన్లో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకొని ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలన్నారు.అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని,ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మల్హర్ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మల్హర్ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మన్,కార్యదర్శి బండి సుధాకర్,హెడ్ కానిస్టేబుల్ మహేశ్వర్,పిసిలు క్రాంతి,సంతోష్ పాల్గొన్నారు.

విద్యుత్ కోతలను అరికట్టాలి

- ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మాలోత్ వెంకట్ లాల్

నవతెలంగాణ-గార్ల

గార్ల, బయ్యారం మండలాలలో విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాన్ని నివారించి యథావిధిగా నిరంతరం విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను మాజీ ఎంపిపి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మాలోత్ వెంకట్ లాల్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. గత నాలుగు రోజుల నుండి విద్యుత్ త్రీ ఫేస్ సరఫరా కాకపోవడం వలన సన్న, చిన్నకారు, పేద, మధ్య తరగతి రైతుల పంటలకు నీరు సరిపడక పోవడం వలన పంటలు ఎండి పోయే పరిస్థితి దాపురించిందని ఆవేదన వెలిబుచ్చారు. వ్యవసాయానికి త్రీ ఫేస్ కరెంట్ అందక సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పంటలు ఎండిపోయి అవస్థలు పడుతూ ఉంటే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు మానుకోట డీఈఈ, ఏడీఈ కొరవి, కొత్తపేట అధికారులకు ఫోన్లు చేసిన ఫోన్లో అందుబాటు లేకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే గార్ల, బయ్యారం మండలాలలో త్రీ ఫేజ్ సమస్యను పరిష్కరించి రైతాంగానికి సాగు నీటిని అందించాలని విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరారు.





గంట్లకుంట జాతరకు ఏర్పాట్లు పూర్తి

- సర్పంచ్ చింతల భాస్కర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని గంట్లకుంట గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఏనే రామస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభం కానున్నాయి. ఇక్కడ వెలిసిన ఏనే రామస్వామి కోరిన కోర్కెలు తీర్చే దైవంగా భక్తులు కొలుస్తారు. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ చింతల భాస్కర్ రావు తెలిపారు. జాతర ప్రాంగణంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. కాగా ఏనే రామస్వామి జాతరకు వందల ఏళ్ల చరిత్ర కలదు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో నిర్వహించే జాతరకు ఎడ్ల బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మండల చుట్టూ ప్రాంతాల వారు జాతరకు ఎడ్ల బండ్లను ప్రత్యేకంగా అలంకరించుకుని, ఆలయం చుట్టూ తిప్పుతూ భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ముఖ్యంగా జాతరకు యువతీ, యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, కేరింతలతో సందడి చేస్తారు.

ఎమ్మార్పీఎస్ నూతన మండల కార్యవర్గ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు



మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం తొర్రూరులోని హైస్కూల్లో నూతన మండల కమిటీని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ,జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి బిరు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గత 30 సంవత్సరాలుగా ఎస్సీ కులాల, ఉపకులాల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుందని, తెలంగాణలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈ అంశాన్ని పరిగణంలోకి తీసుకొని మాదిగలకు, మాదిగ ఉపకులాలకు న్యాయం చేకూర్చే విధంగా మాదిగ రిజర్వేషన్ పార్లమెంట్లో చట్టబద్ధతకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాదిగలను, మాదిగ ఉపకులాలను సమీకరించి ఉద్యమించి దశల వారి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం తొర్రూర్ మండల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ తొర్రూర్ మండలాధ్యక్షులుగా తలారి అశోక్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శిగా తలారి సురేష్ మాదిగ,అధికార ప్రతినిధిగా మహంకాళి జగన్, ఉపాధ్యక్షులుగా ఏక స్వామి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు సోమారపు ఐలయ్య మాదిగ, డివిజన్ కోఆర్డినేటర్ నకెరకటి వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడుగా ఈరు నాయక్

నవతెలంగాణ-గార్ల



టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బానోత్ ఈరు నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్‌లో ఈ నెల 12న జరిగిన టిఎస్ టిటిఎఫ్ (తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈరు నాయక్‌తో పాటు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులుగా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా మాలోత్ శివ నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బానోత్ ఈరు నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జీవో ఎంఎస్ నెంబర్ 3 ద్వారా ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించాలని, జీవో 317 ద్వారా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ప్రమోషన్‌లతో కూడిన బదిలీలను ఉపాధ్యాయులకు కల్పించాలని, గత పిఆర్‌సిలో ఎహెచ్ఆర్ఏ పెంపు జీవోను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సాంకేతిక నైపుణ్యాలతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్

- కేయూ ఇన్స్‌స్పెక్టర్ ముస్కు అబ్బయ్య

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఇంజనీరింగ్‌లో సాంకేతిక నైపుణ్యాల మెరుగుదలతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని కేయూ పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ముస్కు అబ్బయ్య అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, కిట్స్ స్టూడెంట్ విద్యార్థి చాప్టర్, కిట్స్ టెక్నికల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 2, 3వ తేదీలలో నిర్వహించతలపెట్టిన జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం యొక్క సంశోధిని-23 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాలను, పోస్టర్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్ డిసిప్లినరీ ఇంజినీరింగ్ రంగాలలో అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను పంచుకోవడానికి, నేర్చుకోవడానికి ఇది సాంకేతిక వేదిక అన్నారు. ఈ వేదిక ద్వారా విద్యార్థి సంఘంలో నాయకత్వ నైపుణ్యం,కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ సంశోధిని-23 యొక్క థీమ్‌నెక్సస్ ఆఫ్ ఇన్నోవేషన్ ఇగ్నైటింగ్ మైండ్స్" అని పేర్కొన్నారు. సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ నెట్వర్క్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో కూడిన 9 ఇంజనీరింగ్ విభాగాలు, ఎంబీఏ వారు వివిధ సాంకేతక పరమైన వర్క్‌షాప్‌లు నిర్వహిస్తారన్నారు. సంశోధిని ఫెస్ట్ సందర్భంగా పేపర్ ప్రెజెంటేషన్‌లు అన్ని శాఖలకు సాధారణ కార్యకలాపం గాను, నగదు ప్రైజ్ రూ.50 వేల వరకు ఉంటుందన్నారు. అంతే కాకుండా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, రియల్ స్టిక్, ట్రెజర్ హంట్, 50కి పైచిలుకు సాంకేతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు మరిన్ని వివరాల కోసం మా వెబ్‌సైట్ ద్వారా మోదు చేసుకోవాలన్నారు. విద్యార్థి సాంకేతిక పరిశోధనల పత్రాలను ఈ-మెయిల్ ద్వారా 20 జనవరి 2024న లేదా అంతకు ముందు పంపించాలని కోరారు. 26 జనవరి, 2024 లోపు పేపర్ అంగీకార సమాచారం ఇవ్వబడుతుందన్నారు. విద్యార్థులు పంపే పరిశోధనా పత్రం ఐఈఈఈ ఈపేపర్ ఫార్మాట్ ప్రకారం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ ఎం.నరసింహారావు, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, డాక్టర్ డి.ప్రభాకరా చారి, ఐయస్‌టిఈ కిట్స్ చాప్టర్ చైర్మన్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డాక్టర్ హెచ్.రమేష్ బాబు, కో-కోఆర్డినేటర్స్ డాక్టర్ సెంథిల్ మురుగన్, డాక్టర్ విజయకుమార్, డీన్‌లు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, ఐయస్‌టిఈ కిట్స్ విద్యార్థి చాప్టర్ ప్రెసిడెంట్ కె.మణిజయంత్, టెక్నికల్ క్లబ్ విద్యార్థి ప్రధాన కార్యదర్శి బి.బద్రినారాయణ, 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



దేవ దేవుడు శ్రీలక్ష్మి చెన్నకేశవుడిని భక్తితో కొలిస్తే తాము కోరిన కోరికలు తీర్చే దేవుడనే నానుడి భక్తులలో ఉంది లింగగిరితో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శ్రీలక్ష్మి చెన్నకేశవుడు తమ ఇలవేల్పుగా కొలుస్తారు. స్వయంశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం మండలంలో చెన్నారావుపేటకు పదికిలోమీటర్ల దూరంలో ఉన్న లింగగిరి గ్రామ సమీపంలో ఉన్న గుట్టపై వెలిశారు. స్వామికి ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదిన సందర్భంగా మూడు రోజులపాటు స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు మండలంలోని ప్రజలు వరంగల్, జనగామ, మహబాద్, ములుగు జిల్లా భక్తులతో పాటు హైదరాబాద్ పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. గుట్టపై కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న స్వామి వారి కళ్యాణోత్సవంలో ప్రజలు గత ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.

స్వామి వారి చరిత్ర..

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, హిరణ్యకశ్యపుడిని సంహరించిన అనంతరం ఇక్కడ గుట్టపై సేద తీరినట్లు చరిత్ర ఉంది, మొదట స్వామి వారిని సుమారు వంద సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన లింగగిరి గ్రామస్తులలో ఒకరు పశువులు కాస్తూ స్వామి వారు గుహలో ఉన్నట్టు గుర్తించి గ్రామంలో ఈ విషయం చెప్పడంతో అప్పటినుండి ఇప్పటివరకు సామాజికవేత్త కంచ ఐలయ్య ప్రోత్సులతో స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. గుట్టపై ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు మొదట అతి కష్టం మీద వెళ్ళాల్సి వచ్చింది, గత కొన్ని సంవత్సరాల క్రితం సామాజికవేత్త కంచ ఐలయ్య చెరువుతో ఆలయ అభివృద్ధికి భారీ రాతిని చెక్కడంతో కొంత దారి ఏర్పడింది, గుట్టపై ఆలయం వద్ద భారీ హనుమాన్ విగ్రహన్ని ఏర్పాటు చేశారు. గుట్టపై విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఆయన విద్యుత్ స్తంభాలతో పాటు స్వాగతం గుట్టపైకి వెళ్లడానికి సిసి రోడ్డు నిర్మించారు. లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 13 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నట్టు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. 13న సుదర్శన హెూమం పల్లకి సేవ భజనలు, 14వ స్వామివారి కల్యాణోత్సవం సత్యనారాయణ స్వామి వ్రతం అన్నదానం రథోత్సవం,15న బండ్ల ఊరేగింపు జాతర ఉద్ధాల కార్యక్రమాలు జరుగుతాయి. కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. గత ఏడాది పది వేల మంది భక్తులు వచ్చారు. ఈ ఏడాది కూడా భారీగా వస్తారని అంచనా. సామూహిక సత్యనారాయణ స్వామివ్రతాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

బ్రెయిన్ స్ట్రోక్‌తో ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ బయ్యారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి ముత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి(56) శనివారం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు టిపిటిఎఫ్ మండల శాఖ, జిల్లా శాఖ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఇంటింటికి అక్షింతలు

నవతెలంగాణ-పాలకుర్తి

అయోధ్యలో పూజింపబడిన అక్షింతలను మండలంలోని గ్రామాల్లో ఇంటింటికి రామ భక్తులు అందజేస్తున్నారు. ఈనెల 22న రామాలయ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా ప్రతి ఇంటిలో 5 దీపాలు వెలిగించాలని, టీవీల ద్వారా వచ్చే ప్రత్యక్ష ప్రసారాన్ని వీధిలో ఎల్ఈడిల ద్వారా వీక్షించాలని కోరారు.

లింగాలఘనపురం : మండలంలోని నాగారం గ్రామంలో శనివారం గడప గడపకు శ్రీ రాముని అక్షితలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు సంపత్ నాయకులు నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని పెద్ద మాంగ్య తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ జటోత్ బీకు నాయక్ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించిన విషయం తెలుసుకుని శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాటోత్ శారద రమేష్ నాయక్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, గ్రామంలోని ప్రజలు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే కేఆర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

నియోజకవర్గంలోని విలీన, పంచాయతీ గ్రామాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు అన్నారు. గ్రేటర్ 2వ డివిజన్ పరిధి గుండ్లసింగారం ఇందిరమ్మ కాలనీలో ఏఈ దొడ్డపాటి హరికు మార్, డీఈలతో కలిసి ఎమ్మెల్యే అంతర్గత రోడ్లను పరిశీలిం చారు. డివిజన్‌లోని కమ్యూనిటీహాల్, స్మశాన వాటిక స్థితిగతులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. స్మార్ట్ సిటీ నిధులతో డివిజన్‌లో అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించి సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని స్థానికులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం డివిజన్‌లోని భవానిదేవి, హనుమాన్ దేవాలయంను సందర్శించి ఆయా ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్తానిక కార్పోరేటర్ రవినాయక్, మాజీ కార్పోరేటర్ బానోతు కల్పనాసింగులాల్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిళ్లి వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నాల రఘు, స్థానిక డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

7

హనుమకొండ

ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

ప్రజలు అప్రమత్తంగా వుండాలి : ఎస్ఐ



నవతెలంగాణ-గీసుగొండ

దొంగలు బెడద ఎక్కువగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఎవరైనా అనుమా నాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని ఎస్సై వెంకన్న అన్నారు. వరంగల్ ఆ నగర పరిధిలోని 15వ డివిజన్ రెడ్డిపాలెం లో అందాజు సాయంత్రం 5 గంటల సమయంలో తాళం వేసువున్న ఇంటిలో దొంగతనం చేసి పారిపోయిన వారి పోటోలను విలేకరులకు రిలీజ్ చేసారు ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ దొంగలను గుర్తించి ఆచూకీ తెలిస్తే స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు.

ఐనవోలులో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అనంతరం నూతన ధర్మకర్తలతో ప్రమాణ స్వీకారం చేయించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను సూచించారు. శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో వారి స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో మొదట ఆలయంలో ప్రవేశించి స్వామివారిని దర్శించుకొని ఆలయ పరిస్థితులను పర్యవేక్షించి జాతరలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కలిగే విధంగా అనునిత్యం జాతర పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టాలని, ఆర్టీసీ వారు ఏర్పాటు చేసిన జాతర స్పెషల్ ప్రయాణ ప్రాంగణాన్ని ప్రారంభించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు, వద్దులకు, వికలాంగులకు ప్రయాణ ప్రాంగణం నుంచి ఆలయం వరకు ఉచిత వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఉచిత మెడికల్ క్యాంపులను సందర్శించి అధికారులకు పోలీస్ శాఖకు తగు సూచనలు సలహాలు చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నాగేశ్వరరావు, నూతన కమిటీ ధర్మకర్తలు, ఆర్డిఓ, ఎమ్మార్వో, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తేజస్విని స్కూల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సుమన్ టివి ఆధ్వర్యంలో హన్మకొండ నయీమ్ నగర్ తేజస్విని స్కూల్‌లో ఏర్పాటు చేసిన ముగ్గు ల పోటీలో గెలిచిన విజేతలకు నాయిని నీలిమారెడ్డి లో బహుమతులు అందజేశారు.

కార్పొరేటర్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-సంగెం

వరంగల్ కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత యాదవ్, సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి యాదవ్ తండ్రి వేల్పుల చేరాలు యాదవ్ ప్రమాదవశాత్తు గురువారం తిమ్మాపురంలో మరణించారు.ఈ విషయం తెలుసుకొని వరంగల్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ శనివారం తిమ్మాపురంలోని మతుడి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపీపీ బుక్య మల్లయ్య,నాయకులు రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

రిటైర్డ్ టీచర్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేటకు చెందిన రిటైర్డ్ టీచర్ కోమటి వీరస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. శనివారం ఆత్మకూరు రిటైర్డ్ ఉద్యోగ సంఘం సొసైటీ నాయకులు సందర్శించి వీరస్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు జున్నుతుల ఆదిరెడ్డి, గోపాల్ రెడ్డి, ఆనందం పాల్గొన్నారు.

రమేష్‌కు సొసైటీ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్‌కు చెందిన పస్తం రమేష్ కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న క్రమం లో వరంగల్ ఎం జి ఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలు సుకున్న సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ శనివారం ఆసుపత్రికి వెళ్లి రమేష్ ను పరామర్శించి ఆయనకు ధైర్యం నింపారు. ఆర్థిక సహాయం చేశారు.

పేద విద్యార్థులకు అండగా ప్రేరణ ఫౌండేషన్

నవతెలంగాణ-హన్మకొండ

నగరంలోని పేద విద్యార్థులకు ప్రేరణ ఫౌండేషన్ అండగా ఉంటుందని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ మహానగరం లోని ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో, సామాజిక బాధ్యతగా శనివారం ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెప్మా మహిళా ప్రశిక్షణ సంయుక్తంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మెప్మా పీడీ భద్రు నాయక్, సీఈఓ సిబ్బంది, మహిళా సిబ్బంది హాజరయ్యారు.

భూములు కబ్జాకాకుండా కాపాడిన చరిత్ర సీపీఎంది

నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడిన చరిత్ర కూడా సిపిఎందే అని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్‌లు అన్నారు. సీపీఎం హనుమకొండ సౌత్‌మండల కమిటి సమావేశం శనివారం రాంనగర్ సుందరయ్య భవన్ జిల్లా కార్యాలయంలో హనుమకొండ మండల కమి టీ సభ్యులు నోముల కిషోర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సారంపల్లి వాసు దేవ రెడ్డి, మంద సంపత్ హాజరై మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎలాంటి కులం, మతం, ప్రాంతం ,భేదం లేకుండా పేదవాడికి కనీసం ఉండడానికి నీడ కల్పించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు సిపిఎం ది అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వాలు దారిద్యరేఖకు దిగువగా ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల పేరుతో ఇల్లు నిర్మించి ఇస్తామని డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మండ్లు పేరు తో కాలయాపన చేస్తున్నారు అని వారి పాలనకి సౌకర్యంగా చూసుకుంటున్నారే తప్ప చాలా సంవత్సరాల నుండి ప్రభు త్వ భూములు లో గుడిసెలు వేసుకొని ఉన్న రోజువారీ కూలీలు, ఇంటికి రాయి కట్టలేని పరిస్థితుల్లో అనేక రకాల అనా రోగ్య సమస్యలతో ,ఆర్థిక ఇబ్బందులతో గురవుతున్న పేద ప్రజలకు మాత్రం 58 జీవో ప్రకారం 120 గజాల స్థలాన్ని ఇస్తామని చెబుతున్న అధికార యంత్రాంగం, ప్రభుత్వాలు ఇప్పటికీ వైపల్యం చెందినారు తప్ప పట్టా సర్టిఫికెట్ ఇచ్చిన దాఖలు లేవు అని ఒకవేళ ఇచ్చిన వారి రాజకీయ స్వలాభం కోసం ఉపయోగపడే కార్యకర్తల కోసం పని చేసినారు తప్ప రోజువారీ కూలీల కోసం అక్కడే స్థానికంగా నివసిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మాత్రం పట్టా సర్టి ఫికెట్ ఇచ్చే దాంట్లో ప్రభుత్వం వైఫల్యం చెంది పట్టా సర్టిఫి కెట్స్ ఇవ్వకపోగా అర్ధరాత్రి, అర్ధకలితో ,చాలీచాలని కూలి, పనులతో జీవితాలు కొనసాగిస్తున్న పేద ప్రజలు వేసుకున్న గుడిసెలని తీసివేయడం అన్యాయం అక్రమం అని అన్నారు.

10ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టి పంపిణీ చేయ కపోగా నెలరోజుల కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిర అమ్మల, ప్రజాపాలన పేరుతో, ఉన్న త మారాజులకి ప్రభుత్వ భూములను కట్టబెట్టడం రియల్ ఎస్టేట్ కబ్జాదారులచేతుల్లో ప్రభుత్వ భూమిఉన్నా ఎలాంటి చర్యలు చేపట్టకపోగా గుడిసె వాసుల పై దౌర్జన్యం చేస్తూ అన్యాయంగా గుడిసెలు తొలగించడం సరైనది కాదని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను కాపాడి సిపిఎం నాయకత్వం లో వేలాదిమంది ప్రజలుప్రభుత్వ భూములలో రెండేళ్లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి రెగ్యులరేషన్ పట్టా సర్టిఫికెట్ అందించి ఆ కాలనీలో అభివద్ధి కోసం ఎన్నికల్లో చేసిన వాగ్దానం నిలబెట్టుకోవాలి అని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఆలకుంట యాకయ్య, దూడపాక రాజేందర్ ,బొల్లారం సంపత్, ఆలకుంటమల్లయ్య, ఎస్నం వెంకటేశ్వర్లు,కంచర్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి యూత్ నేత పరామర్శ



నవతెలంగాణ-సంగెం

మండలంలోని వెంకటాపురం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బందకింది నవీన్ తండ్రి బండ కింది వెంకటేశ్వర్లు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న సంగెం మండల యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి, యూత్ నాయకులు నవీన్ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ పోషాల ప్రవీణ్, ఉపా ధ్యక్షులు చింతిరెడ్డి భరత్‌రెడ్డి, న్యాల అశోక్‌యాదవ్, ప్రచార కార్యదర్శి బందెల రమేష్ బాబు తదతరులు పాల్గొన్నారు.

టాలెంట్ స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ ప్రోగ్రాం ప్రారంభం

అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గూగుల్ సహకారంతో టాలెంట్ స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ ప్రోగ్రాం ప్రారంభిస్తున్నట్లు టాలెంట్ స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో డాక్టర్ శాంతన్ పాల్ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పులో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ శాంతన్ పాల్ మాట్లాడుతూ గ్లోబల్ ఎడిటేక్ కంపెనీ, ట్రాన్స్ఫర్మేషనల్ డిప్ టేక్ ప్రోగ్రాములను అందించడంలో మార్కెట్ లీడర్ టాలెంట్ స్ప్రింట్ నాణ్యమైన విద్య,ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అర్హులైన మొదటి సంవత్సరం మహిళ ఇంజనీరింగ్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ సామాజిక ఆర్థిక నేపథ్యాలు గల మహిళా ఇంజనీరింగ్ విద్యార్థులకు 200 సీట్లు ఉంటాయన్నారు. అర్హత సాధించిన విద్యార్థులకు100 శాతం స్కాలర్షిప్ తోపాటు అదనంగా నగదు స్కాలర్ షిప్ సదుపాయం కూడా ఉందన్నారు. తాము చేస్తున్న ఈ ఆర్థిక సహాయం అర్హులైన మహిళా ఇంజనీర్లకు విద్య వత్తిపరమైన లక్ష్యాలను సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రోగ్రాంకి ఎంపికైన విద్యార్థులు గూగుల్ ఇంజనీర్లతో మెంటార్ షిప్ ప్రోగ్రాములు, నెట్వర్కింగ్ ఈవెంట్లకు యాక్సెస్ పొందుతారని అన్నారు. మహిళ ఇంజనీర్లు తమ భవిష్యత్తు సాంకేతిక ఉపాధి రంగాలకు బలమైన పునాదిని నిర్మించుకోవచ్చు అన్నారు. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ జనవరి 18 అని తెలిపారు. ఈ ప్రోగ్రామ్ గురించి మరింత సమాచారం కోసం.. **We.talentsprint.com,** మరిన్ని వివరాలకు 9959154371 / 9963980259 గల నెంబర్లను సంప్రదించాలన్నారు

జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గాడిపెల్లి మధు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషా రాణి జర్నలిస్టు గాడిపెల్లి మధును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని, అదే మాదిరిగా నాపై నమ్మకం ఉంచి ఈ గురుతర బాధ్యత నాకు అప్పగించి నందుకు అవినీతి రహిత సమాజ నిర్మాణంలో పాలుపంచుకునే విధంగా నా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలియజేస్తూ మీకు ఈ సంస్థకు ఎలాంటి అవరోధాలు కలగకుండా సంస్థ అభివృద్ధికి తోడ్పడుతూ అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సంస్థను ముందుకు కొనసాగిస్తానని పత్రికా ముఖంగా తెలియజేశారు. నాపై నమ్మకంతో ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటరగా నన్ను నియమించి నందులకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొమ్మరబోయినకేశవులు, అడ్వైజర్ జల సాధన సమితి జాతీయఅధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ ప్రొఫెసర్ డాక్టర్ బానోతు ధర్మానాయక్, విశ్రాంత ఐఏఎస్ , సమస్తజనరల్ సెక్రటరీ డా. పబ్బు ధర్మరాజు ,గాదం ఉత్తరయ్య ముదిరాజ్, జాతీయ కోఆర్డినేటర్ అడ్వకేట్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి అడ్వకేట్ హదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానను.

సీతారామాంజయనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సుబేదారి

సీతారామాంజయనేయ స్వామి దేవాలయం, రెవెన్యూ కాలనీ సుబేదారిలో శ్రీ ధనుర్మాసోత్సవంలో భాగంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తల్లి నాయిని జయమాల ,రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సంధర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు, మహిళా భక్తులు సాదరంగా ఆహ్వానించినారు. ఆలయ అర్చకులు వేధా స్వార్వాదం చేసినారు. ఆలయకమిటి వారు శేష వస్త్రాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి దొమ్మాటి పరామర్శ

నవతెలంగాణ-దామెర



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మొద్దు ప్రవీణ్ తండ్రి మొద్దు సమ్మయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా నాయకులు దొమ్మాటి సాంబయ్య పరామర్శించి వారి మతికి గల కారణాలు తెలుసుకొని వారి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి 'వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెపాక శ్రీనివాస్' మండల ప్రధాన కార్యదర్శి దురిశెట్టి బిక్షపతి సీనియర్ నాయకులు పోచయ్య: దామెర శంకర్' దండు విజేందర్' కొమురయ్య' బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి : ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నవతెలంగాణ-నెక్కొండ

మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు తెలియపర్చేలా పండుగలను నిర్వహించుకోవాలని, భావితరాలకు సంస్కృతిపట్ల మక్కువను పెంచాల్సిన బాధ్యత మనపై ఉందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో సర్పంచ్ లావుడ్యా సరితాతిరుమల్ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతియేటా మహిళకు నిర్వహించే రంగవల్లల పోటీ కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై రంగవల్లులను పరిశీలిస్తూ మహిళలను, చిన్నారులను అభినందించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ రోరోజుకు మోడల్ యుగంలో యువత మన సంస్కృతిని విస్మరించి టెక్నాలజీ అంటూ పోకడలు పోతోందని, మన సంస్కృతి ఆరోగ్యంతో ముడిపడి ఉందన్నారు. ఇంటిముందు రంగులతో ముగ్గులేసి అందంగా అలంకరించడం, పేడతో గొబ్బెమ్మలను పేర్చి రేగుపండు, మన ఇంట్లో ధాన్యాలను ముగ్గుల్లో పోయడం సాంప్రదాయమని పిల్లలకు నేర్పించాలన్నారు. పండుగలవేళ పూజా కార్యక్రమాలు చేపట్టి సంస్కృతిని ఆలవర్చుకోవడంతో మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయన్నారు. పోటీల్లో వెనుకబడిన ముందుండేలా పోటీతత్వంతో చదువుల్లో, ఆటపాటల్లో, అన్నిరంగాల్లో రాణించాలన్నారు. రంగవల్లుల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలు గట్ల నిర్మల, సందేనబోయిన లావణ్య, లావుడ్యా నిరోశలకు షీల్డులు, నగదు బహుమతులతోపాటు పోటీల్లో పాల్గొన మహిళలకు, చిన్నారులు కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేశారు.

అంతకుముందు మొదటిసారి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు సర్పంచ్ సరితా, ఉపసర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు బొల్లెబోయిన రమసురేష్, బానోత్ అనూషమోహన్, ఈదునూరి రజితరాము, లావుడ్యా సావిత్రిరమేష్, అనితవచ్చా, కార్యదర్శి రాకేష్‌లు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ సరితా, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్ గ్రామానికి సంక్రాంతి కానుకగా అంతర్గత సీసీ రోడ్లు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రం, నెక్కొండ-పత్తిపాక మార్గంలో తండా మార్గంలో మత్తడ్ల వద్ద బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను సర్పంచ్ సరితాతిరుమల్ కోరారు. పత్తిపాకమీదుగా బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు పత్తిపాక గ్రామంలోనే రేషన్ బియ్యం పంపిణీ, వృద్ధులకు ఫించన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేయించాలని ఎమ్మెల్యేను గ్రామస్థులు కోరారు.

కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నెక్ చైర్మన్ ఆవుల చెంద్రయ్య, పార్టీ మండల అధ్యక్షులు అశోక్, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రఘు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివకుమార్, శ్రీకాంత్‌నాయక్, ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్, నగేష్, చెన్నకేశవులు,మహిపాల్‌రెడ్డి, సాయిక్రిష్ణ, సుదీర్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పల్‌రావుపేటలో....

మండలంలోని అప్పల్‌రావుపేట ఎస్సీ కాలనీలో నిర్వహించిన నూతన సువర్ణ లక్ష్మీ దేవాలయం ప్రారంభానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె రజితసురేష్, ఉపసర్పంచ్ ఊడుగుల అశోక్, మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, తిప్పని రమేష్‌తోపాటు మండల నేతలు, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యతో కలిసి గుడివద్ద మొక్కను నాటారు.

బాలికల దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

నవతెలంగాణ-పలిమెల

అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అమ్మాయిలకి సురక్షితంగా ఉండే వాతవరణం ఉండి, చక్కని చదువు ఉండి, ఆరోగ్యకరమైన జీవితం గడపగలిగే అవకాశం ఉంటే వారు తల్లులుగా, వ్యాపార వేత్తలుగా, గృహిణులుగా, రాజకీయ నేతలుగా ఎదిగి దిశానిర్దేశం చేయగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ, మహిళా దినోత్సవానికి ఇచ్చిన, ప్రాధాన్యత బాలికల,దినోత్సవానికి కూడా ఇవ్వాలని, ఆడపిల్లలు చదువుకోవడానికి ,ప్రభుత్వాలు అన్ని వసతులు కల్పించాలని కోరారు.

అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-పరకాల

అంగరంగ వైభవంగా పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ పూర్ణచారి ఆధ్వర్యంలో పద్మశాలి భవన్ లో ముగ్గుల పోటీలో నిర్వహించారు. ఈ పోటీలలో పరకాల పట్టణ మహిళలు భారీగా చేరుకొని వివిధ కళారూపాలను తీర్చిదిద్దారు. శ్రీ సీతారామస్వామి, దుర్గామాత, అమరవీరుల జిల్లా కోసం అమరధామం, పరిపాలన శాఖలను తెలిపే విధంగా రకరకాల ముగ్గులను వేసి తమ ప్రతిభ పటావలను నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వీటిని పరిశీలించేందుకు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకష్ణ, పరకాల ప్రముఖ వైద్యులు లలిత రాజేశ్వర ప్రసాద్, ముగ్గుల పోటీలను పరిశీలించి మహిళలను అభినందించారు. ప్రథమ బహుమతిగా శ్రీ సీతారామచంద్రస్వామి వెండి ప్రతిమను బోయిని రమాదేవి, రెండో బహుమతి ఎం. భావన, మూడో బహుమతి పెరుమండ్ల సంధ్యారాణి, ప్రధానం చేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి జయపాల్ రెడ్డి, మహిళ కౌన్సిలర్లు నల్లల జ్యోతి అనిల్, శనిగిరపు రజిని నవీన్, మార్క ఉమా రఘుపతి గౌడ్, మడికొండ సంపత్, పసుల లావణ్య రమేష్, పరకాల ప్రముఖ వైద్యులు డాక్టర్ కాశయ్య, నాయకులు మార్త బిక్షపతి, దుంపటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం వర్ధన్నపేట అధ్యక్షుడిగా రవీందర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం వర్ధన్నపేట అధ్యక్షుడిగా కొత్తపల్లి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అడ కమిటీ అధ్యక్షుడు ఎల్ సంతోష్ తెలిపారు. శనివారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నికల అధికారులు ఎర్ర శ్రీనివాస్ వెంకట్‌రావు ల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమితి పరిధిలోని పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల 4వ తరగతి ఉద్యోగులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్ధన్నపేట సమితి అధ్యక్షుడిగా కొత్త పల్లి రవీందర్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎండి.జావేద్, ఉపాధ్యక్షుడిగా కం చర్ల ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శిగా మునుగుంట్ల వెంకటేశ్వర్లు, కోశా ధికా రిగా ఫైండ్ల రాజు, సహాయ కార్యదర్శిగా బోలే షావలి, కో ఆప్షన్ సభ్యులుగా జి.సుమన్, శోభ, మహిళా విభాగం సమితి అధ్యక్షురాలుగా అరుణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు మహబూబాలీ, జిల్లా కమిటీ కోశాధికారి ఏ కుమారస్వామి, రహమత్ బాయ్, పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు చంద్రకళ, సుమలత, అరుణ, గౌసియా బేగం, పి. స్వప్న, రాహిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పత్తిపాక ఎంపీటీసీ వినయకుమారి



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లెకు చెందిన పత్తిపాక ఎంపీటీసీ బండారుపల్లి వినయకుమారిశ్రీనివాసరావు శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సాయిరెడ్డిపల్లె గ్రామపార్టీ అధ్యక్షులు బిచ్చా ఇంటివద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ వినయకుమారిశ్రీనివాసరావుతోపాటు వార్డు సభ్యులు కడుదూరి విజయసంపత్, రాధికకుమార్, జాజు, కోఆప్షన్ సభ్యులు మేడిద వెంకన్న, ముప్ప సుబ్బారావు, వెంకటొరెడ్డి, నారాయణ, వెంకటేశ్వర్లు, అంబదాసు, వినోద్, సారమ్మ, మోహన్, మల్లయ్య రాజు, మహేందర్, యాకయ్య, భద్రయ్య, విజేందర్ తదితరులు పార్టీలో చేరగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో మొదటిసారిగా ఎంపీటీసీతోపాటు పలువురిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని, ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నర్సంపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను చేర్చుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కష్టపడి కృషిచేసిన ప్రతికార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపునిస్తామన్నారు.

కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నెక్ చైర్మన్ ఆవుల చెంద్రయ్య, పార్టీ మండల అధ్యక్షులు అశోక్, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రఘు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివకుమార్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్, శ్రీపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, చెన్నకేశవులు, సంజీవరెడ్డి, యాకయ్య, పెండ్లి రవి, సాయిక్రిష్ణ, హనుమంతరావు, యూత్ మండల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, సురేష్,రాములు,శ్రీకాంత్‌నాయక్, రాజేందర్, శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.